ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ37

★★★★ Telephones : 74213 / 74343

ఫోన్ పి. పి 77971 & 77426
అంధ్ర భూసార & జలపరిశోధనా కేంద్రం (రిజిష్టర్డు)
ఏలూరు రోడ్ — విజయవాడ-520 002.
బ్రాంచి: ప్రగతి నివేదన్ ఎదుట సూర్యారావుపేట : విజయవాడ-2
భూసారము:- ఎలక్ట్రానిక్ పరికరములతో భూమిలోని మట్టిని పరిశోధన చేసి అందలి పత్రజని, భాస్వరము మొదలగునవి ఏ పాళ్ళలోవున్నది రైతులకు తెలియజేయుట రుసుము : రు. 1/— జలస్వభావము : ఎలక్ట్రానిక్ పరికరములతో నీటియొక్క స్వభావమును నిర్ణయించుట. రుసుం:రు 10/—
గమనిక : రైతుసోదరులు కోరినమేరల "మెగ్గరు" యంత్ర సహాయముతో భూగర్భ జలాన్వేషణకూడాఏర్పాటు చేయబడును.

ఆంధ్రజ్యోతి

123656

సంపుటి 17 సంచిక 263 | విజయవాడ, మార్చి 29, 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

USHA LARGEST RANGE WIDEST CHOICE
ఉషా పంకాలు
టోకు ధరలకు లభించును.
విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్ | ప్రకాశం రోడ్డు, విజయవాడ - 2.

రాజ్యాంగం 42వ సవరణ రద్దుకు చర్య

ఆత్యయికస్థితికి పూర్వపు పరిస్థితి పునరుద్ధరణకు జనతా ప్రభుత్వం శపథం

పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి ప్రసంగం



న్యూఢిల్లీ, మార్చి 28— జనతా పార్టీ ప్రభుత్వం దేశంలో ఆత్యయికస్థితి ప్రకటనకు ముందున్న పరిస్థితిని పునరుద్ధరించగలదని, రాజ్యాంగం 42వ సవరణ రద్దుకు చర్యలు గైకొనగలదని తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి.డి. జట్టి నూతన పార్లమెంటు ఉభయ సభల చరిత్రాత్మకమైన సంయుక్త సమావేశంలో నేడు ప్రసంగిస్తూ వెల్లడించారు.

ప్రజలకు, పార్లమెంటుకు, పార్లమెంటుకు - న్యాయవ్యవస్థకు, న్యాయవ్యవస్థకు పాలనాధికారానికి, రాష్ట్రాలకు కేంద్రానికి, పౌరులకి, ప్రభుత్వానికి మధ్య రాజ్యాంగ నిర్మాతలు కల్పించినతుల్యస్థితి తిరిగి నెలకొల్పడానికి ఉద్దేశించిన సమగ్రమైన బిల్లును ఈ ఏడాదిలో పార్లమెంటు ముందుంచడం జరుగుతుందని శ్రీ జట్టి కొత్తగా ఎన్నికైన లోకసభ సభ్యులకు, రాజ్యసభ సభ్యులకు తెలియచేశారు.

అంతరంగిక భద్రతా చట్టాన్ని రద్దు పరచడానికి చర్యలు గైకొనడం జరుగుతుంది. తగిన ఆధారాలుండి స్వేచ్ఛాయుత మైన దర్యాప్తులో నిజమనిపిస్తే తన్న ఏరాజకీయ, సాంఘిక సంస్థనుగాని విచారించడం లేదు లేని పరిస్థితిని నూతన ప్రభుత్వం కలిగించగలదని శ్రీ జట్టి వెల్లడించారు.

అభ్యంతరకరమైన అంశాల ప్రచురణ నిరోధక చట్టాన్ని కూడా రద్దుపరచడం జరుగుతుందని తాత్కాలిక రాష్ట్రపతి తన ప్రసంగంలో చెప్పారు. అసెంబ్లీ కాలం ఏకగ్రీవంగా 68 నుండి 162 మంది సభ్యులు అన్ని విధాల పద్నాలుగు [illegible] లనే వా ప్రభుత్వం ప్రతిజ్ఞ చేస్తున్నది" అని ఆయన అన్నారు.

గత రెండేళ్ళలో ప్రజలపై అనేకమైన దౌర్జన్యచర్యలు గైకొనడం జరిగింది. వాటి కారణంగా ప్రజలు చెప్పనలని కాని బాధలకు గురయ్యారని, కొంతమంది దుర్మరణం పాలైయారని వీటిని దృష్టిలో ఉంచుకునే పై చర్యలు గైకొంటున్నట్లు శ్రీ జట్టి తన ప్రసంగంలో వివరించారు.

పత్రికలకు తగిన స్థానం

పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించి [illegible] ముప్పగుపాటితో కూడిన సమగ్ర విధానంలో భాగంగానే దాని అమలుచేయడం జరుగుతుందని శ్రీ జట్టి తన ప్రసంగంలో వివరించారు.

తమ ప్రభుత్వం అచ్చితంగా 10 ఏళ్ళ కాల పరిమితిలో దేశ ఆర్థిక వెనుకబడిన తనాన్ని పూర్తిగా రూపుమాపగలదని శ్రీ జట్టి ప్రకటించారు.

ఎట్టిబాలకంటె గ్రామీణ ప్రాంతాలకు అత్యల్ప ప్రాధాన్య మివ్వడం కారణంగా ఎల్లెం. ఎట్టిబాల ఆర్థిక స్థితిగతులలో తీవ్రమైన అసమానత ఏర్పడి తత్కారణంగా పెద్ద సంఖ్యలో ఎల్లెబాసపు ప్రజలు ఎట్టిబాలకు వలసపోవడం జరిగిందని. రైతులకు ఉత్పత్తులకు సహేతుకమైన సరిసమైన ధరలు ఇంతవరకూ కల్పించబడలేదని. వ్యవసాయ రంగానికి, గ్రామాలలోని తత్సంబంధమైన అభివృద్ధి కార్యక్రమాలకు తగిన కేటాయింపులు జరగలేదని. ఇవన్నీ ఇంతకాలం నిర్లక్ష్యం చేయబడ్డాయని, లక్షల గ్రామాలలో మంచినీటి సౌకర్యంవంటి కనీస సదుపాయం కూడా లేకుండా పోయిందని శ్రీ జట్టి పేర్కొన్నారు.

నూతన ప్రభుత్వం ఉద్యోగ కల్పన ప్రాధాన్యం గల వ్యూహాన్ని అవలంబించగలదని ఇందులో వ్యవసాయం అభివృద్ధికి వ్యవసాయ- పరిశ్రమల స్థాపనకు గ్రామీణ ప్రాంతాలలో చిన్న, కుటీర పరిశ్రమల అభివృద్ధికి, వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని శ్రీ జట్టి వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల కనీస అవసరాలకు, గ్రామీణ సమగ్రాభివృద్ధికి అత్యున్నతమైన ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం సాధ్యమయ్యే వరకు అయిదవ పంచవర్ష ప్రణాళికను సమీక్షించడం జరుగుతుందని ప్రణాళికా కార్యక్రమాన్ని పునర్వ్యవస్థీకరించడమే. అరవ పంచవర్ష ప్రణాళిక పనికి ఎట్టి లోపం లేకుండా చేపట్టడం జరుగుతుందని శ్రీ జట్టి వివరించారు.

జనతా పార్టీ ప్రభుత్వం అవలంబించే ఆర్థిక విధానం, తరువాత సమర్పించబోయే సమగ్ర బడ్జెట్ సమయంలో ప్రకటించబడుతుందని ఆయన వెల్లడించారు.

1974 నాటి రైల్వే సమ్మెలో బర్తరఫ్ అయిన వారందరికి తిరిగి ఉద్యోగాలు

శ్రీ మధు దండావతె ప్రకటన : ప్రయాణీకుల ఛార్జీలు, రవాణారేట్లు పెంచకుండా రైల్వే మిగులు బడ్జెట్ లోకసభకు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 28 — నేడు లోకసభలో ప్రవేశపెట్టిన 1977-78 రైల్వే బడ్జెట్‌లో 26.46 కోట్ల వికరమైన మిగులు చూపించారు. సరుకుల రవాణా రేట్లుకాని ప్రయాణీకుల ఛార్జీలు కాని పెంచలేదు.

కొత్త రైల్వే మంత్రి శ్రీ మధుదండావతే బడ్జెట్‌ను సభకు సమర్పిస్తూ. 1974 మేలో జరిగిన రైల్వే సమ్మె సందర్భంగా సస్పెండ్ అయిన లేక తొలగించిన ఉద్యోగులందరిని చేపరతుగా తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడం జరుగుతుందని ప్రకటించారు.

బడ్జెట్‌లో చూపిన మిగులు మొత్తాన్ని రైల్వే అభివృద్ధి నిధిలోకి మళ్ళించాలని పంకల్పించినట్టు ఆయన చెప్పారు. "దీని పరిధంగా. జనరల్ రెవిన్యూకు డివిడెండ్ చెల్లించిన తర్వాత. వరుసగా రెండవ సంవత్సరం కూడ మిగులు సాధించాలని ఆశిస్తున్నాము" అని శ్రీ దండావతే అన్నారు.

రైల్వేలకు లారీ మొత్తాలలో ఋణాలు వున్నప్పటికి. సరకుల రవాణా రేట్లుకాని. ప్రయాణీకుల ఛార్జీలుకాని పెంచడంలేదని శ్రీ దండావతే తెలిపారు.

1976-77 రైల్వే బడ్జెట్‌లో 1977 మార్చి 31 నాటికి 491.50 కోట్లు ఋణాలు వుంటాయని అంచనా వేసిన విషయాన్ని ఆయన సభకు జ్ఞప్తి చేశారు. ఈ ఋణం సవరించిన అంచనాల ప్రకారం 461.99 కోట్లకు తగ్గిపోగలదని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

1978 మార్చి 31 నాటికి వుండగలదని అంచనా వేస్తున్న 477.18 కోట్ల ఋణం పెద్దమొత్తమేనని, దీనిని తగ్గించలేకపోయినప్పటికీ. కనీసం అదుపు చేయాలన్నదే తమ ప్రయత్నమని శ్రీ దండావతే అన్నారు

1977-78 బడ్జెట్ అంచనాలను శ్రీ దండావతే వివరిస్తూ, ఇప్పుడు వున్న రేట్ల ప్రకారం, 2091.44 కోట్ల రూపాయలు ఆదాయం రాగలదని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. ఇది 1976-77 సవరించిన అంచనాల కంటె 104 కోట్లు యెక్కువ.

ప్రయాణీకుల ఛార్జీల వల్ల ఆదాయంలో అడుకాతం పెరుగుదల. 2170 లక్షల టన్నుల సరకు రవాణా జరగగలదన్న లక్ష్యంతోను ఈ ఆదాయాన్ని ఆశించడం జరిగింది.

జనరల్ రెవిన్యూ శాఖకు డివిడెండ్ కింద 1977-78లో 225.56 కోట్లు చెల్లించవలసి వస్తుందని అంచనా. ఇది వర్తమాన సంవత్సరంలో 211.90 కోట్లుగా వుంది.

ప్రణాళికా సంఘంతోను, ఆర్థిక మంత్రిత్వ శాఖతోను చర్చలు జరిపిన తర్వాత 1977-78 సంవత్సరపు ప్రణాళికా కేటాయింపు 501 కోట్లు వుండాలని నిర్ణయించినట్లు శ్రీ దండావతే చెప్పారు. అయిదవ ప్రణాళిక చివరి సంవత్సరమైన 1978-79 నాటికి 2500 నుంచి 2600 లక్షల టన్నుల సరకుల రవాణా లక్ష్యాన్ని సాధించే వ్యవస్థను నిర్మించుకోడానికి ఇందువల్ల వీలుపడుతుంది.

ఈ ప్రణాళిక కేటాయింపులలో బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు ప్రాజెక్టులకు ఉద్దేశించిన పది కోట్లు చేరివుంది.

కొత్త రైల్వే మార్గాలకు, పునరుద్ధరణ కార్యక్రమాలకు 29.58 కోట్లు, విద్యుదీకరణ ఎత్తకాలకు 19 కోట్లు కేటాయించారు.

(మిగతా 3వ పేజీలో)

కేంద్ర మంత్రులుగా జగ్‌జీవన్‌రామ్, బహుగుణ, రాజ్ నారాయణ్ ప్రభృతుల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 28— ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకులైన శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ హెచ్.ఎన్. బహుగుణల మార్గదర్శకత్వం కింద ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో సభ్యులుగా మరి అయిదుగురు నేటి ఉదయం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

మిగిలిన ముగ్గురు మంత్రులు వీరు : శ్రీ జార్జి ఫెర్నాండెజ్, శ్రీ రాజ్‌నారాయణ్, శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ.

శ్రీ రాజ్‌నారాయణ్ రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి పోటీచేసి, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ఓడించారు.

ఈ అయిదుగురు కొత్త మంత్రులచేత రాష్ట్రపతి భవనంలోని అశోక్‌హాల్‌లో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ రాష్ట్రపతి భవన్‌కు రాగానే శ్రీ మొరార్జీదేశాయ్ నాయకత్వాన పెక్కుమంది సీనియర్ జనతా పార్టీ నాయకులు ఆయనకు హృదయపూర్వక స్వాగతం చెప్పారు. ఎక్కువబెంగాల్ ప్రసిద్ధ నాయకుడు శ్రీ పి. సి. సేన్ గౌరవాభిమానాలతో ఆయనను ఆలింగనం చేసికొన్నారు.

శ్రీ రాజ్‌నారాయణ్ ఈ ఉత్సవానికి రాగానే సుదీర్ఘ హర్షధ్వానాలు చెలరేగాయి. ఆయన మామూలు హర్యాదలను అతిక్రమించి, తనతోటి మంత్రులందరికి ప్రసాదం పంచిపెట్టారు.

శ్రీ రాజ్‌నారాయణ్ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టికి కూడా ప్రసాదం ఇచ్చారు. ఆయన దాన్ని స్వీకరించి, స్వహస్తాలతో తిరిగి ప్రసాదాన్ని శ్రీ రాజ్‌నారాయణ్‌కు అందజేశారు. ఆ తర్వాత శ్రీ రాజ్‌నారాయణ్ చేత తాత్కాలిక రాష్ట్రపతి పదవీ ప్రమాణస్వీకారం చేయించారు.

కొత్త మంత్రులందరు హిందీలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ముగ్గురు సభ్యులు శ్రీ జగ్‌జీవన్ రామ్, శ్రీ బహుగుణ, శ్రీ ఫెర్నాండెజ్, రాజ్యాంగం పేరిట ప్రమాణ స్వీకారం చేయగా మిగిలిన ఇద్దరు శ్రీ రాజ్‌నారాయణ్ శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ దేవుని పేరిట ప్రమాణాలు చేశారు.

తొలుత జనతా పార్టీ, అకాలీదళంకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ బహుగుణలతో పరస్పరం పూలదండలమార్చుకున్నారు.

నేటి పదవీ ప్రమాణాల స్వీకారంతో కొత్తమంత్రివర్గంలోని మొత్తం 20 మంది సభ్యులు పదవులను స్వీకరించారు. వారు రాష్ట్రపతి భవన్ నుంచి పరస్పరం తమతమ కార్యాలయాలకువెళ్ళి సీనియర్ అధికారులతో సమాలోచనలు జరిపారు. వారు వెంటనే తమ శాఖల పనులలో మునిగిపోయారు. ఆ తర్వాత వారు పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో తాత్కాలిక రాష్ట్రపతిచేసే ప్రసంగానికి హాజరయ్యే నిమిత్తం పార్లమెంట్ భవనానికి వచ్చారు.

అక్కడ పెక్కుమంది జనతా పార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసు, అకాలీదళ్ పార్లమెంట్ సభ్యులు. ఎలుపురు ఉన్నతాధికారులు వారికి స్వాగతం చెప్పారు.

ఈ ఉన్నతాధికారులలో కొత్త మంత్రివర్గ కార్యదర్శిగా నియమితులైన శ్రీ ఎస్. కె. ముఖర్జీ, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా. రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ డి ఆర్. కోహ్లీ వున్నారు.

తన తొటి మంత్రులతో కలిసి ముందు వరుసలోవున్న తన స్థానంలో ఆసీనులు కాబోయే ముందు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తన తల్లి. సోదరుడు లారెన్స్ ఫెర్నాండెజ్ కూర్చున్న ప్రదేశానికి నడిచివెళ్ళి, వారిని ప్రేమాభిమానాలతో ఆలింగనం చేసికొని. వారి ఆశీస్సులను స్వీకరించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ జీవిత విశేషాలు

రెండుమాసాలు పూర్తి కాకముందే శ్రీ జగ్‌జీవన్‌రామ్ తిరిగి కేంద్ర కేబినెట్‌లోకి వచ్చారు.

రాజకీయ చతురత, అధికార దక్షత కలిగిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కేబినెట్ మంత్రిగా వివిధ శాఖలను నిర్వహించారు.

1968 ఆగస్టు నెలలో కామరాజ్ ప్లాన్ క్రింద ఆయన జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గాన్ని వదలివేశారు. అప్పుడు ఆయన రవాణా, కమ్యూనికేషన్స్ మంత్రిగా వున్నారు. 1966 జనవరిలో తిరిగి ఆయన కార్మిక, పునరావాస శాఖల మంత్రిగా నియమితులయ్యారు.

గత నెల రెండవ తేదీన శ్రీ జగ్‌జీవన్‌రామ్ కాంగ్రెసుకు, మంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రజాస్వామ్య కాంగ్రెసును ఏర్పాటు చేశారు. బిహార్‌లోని షాహాబాద్ జిల్లా చాందా గ్రామంలో 1908 వ సంవత్సరం ఏప్రిల్ అయిదవ తేదీన ఆయన జన్మించారు. 1946 లో బీహార్ రాష్ట్రంలో కార్మిక మంత్రి అయ్యారు.



కే సముద్రంవద్ద జరిగిన రైలు ప్రమాదంలో ధ్వంసమైన గుడ్స్ డీజెల్ ఇంజను, గుడ్స్ వ్యాగను, ప్యాసెంజర్ కంపార్టుమెంటు

అయిదవ ప్రణాళిక పునః పరిశీలనకు నిర్ణయం

అది పూర్తయ్యేవరకు కొత్త పథకాలు చేపట్టరాదని ఆర్థిక మంత్రి ఆదేశం

632 కోట్ల మేరకు నికరపు లోటుతో లోకసభలో తాత్కాలిక బడ్జెట్‌ను సమర్పిస్తూ శ్రీ పటేల్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28— లోకసభలో నేడు కొత్త ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ 1977-78 వ సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ. 1976-77 వ సంవత్సరం అఖరులో 425 కోట్ల రూపాయల మేరకు లోటు వున్నట్టుగా తెలియజేశారు.

తాను నేడు ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్ పూర్వపు కాంగ్రెసు ప్రభుత్వం తయారు చేసినదేనని, అందుచేత అది తమ కొత్త ప్రభుత్వం దృక్పథాన్ని కాని విధానాలను కాని, కార్యక్రమాలను కాని ప్రతిఫలించడం లేదని శ్రీ పటేల్ స్పష్టీకరించారు.

1977 మార్చి 31 వ తేదీన ఆర్థిక సంవత్సరాంతంలోగా ప్రభుత్వానికి అవసరమైన ఖర్చును రాజ్యాంగ రీత్యా ఆమోదించే పరిమితమైన లక్ష్యంలోనే ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్టు ఆయన విశదీకరించారు.

1977-78 వ సంవత్సరపు బడ్జెట్ అంచనాలు ప్రస్తుతపు ఎస్టిమేట్ ప్రమాణాలనుబట్టి 632 కోట్ల రూపాయల మేరకు నికరపులోటు వున్నట్టుగా సూచిస్తున్నాయి

వచ్చే సంవత్సరానికి ప్రణాళిక మొత్తం పెట్టుబడి 3958 కోట్ల రూపాయలుగా వుంటుంది. ప్రస్తుత సంవత్సరంలో అందు నిమిత్తం కేటాయించిన సొమ్ము 7.852 కోట్ల రూపాయలు.

కాగా, అందులో కేంద్రరంగం పెట్టుబడి 5069 కోట్లు. రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లభించగల కేంద్ర సహాయం మొత్తం 1692 కోట్లు.

అయిదవ ప్రణాళికను సమీక్షిస్తున్నామని కొత్త ప్రభుత్వం అలోచనలకు ప్రాధాన్య క్రమానికి అనుగుణంగా బడ్జెట్ అంచనాలను సవరించగలమని శ్రీ పటేల్ చెప్పారు.

ఈ కార్యక్రమమంతటిని సకాలంలో పూర్తి చేసి 1977 మే నెలలో పూర్తి బడ్జెట్‌ను సమర్పించగలమని ఆయన ప్రకటించారు.

ద్రవ్యోల్బణపు ఒత్తిడులను కలిగించే విధంగా, ప్రభుత్వ వ్యయానికి పథకాలు సమకూర్చే దోరణిని తమ కొత్తప్రభుత్వం విడనాడగలదని శ్రీ పటేల్ సూచించారు.

ధరలలో పెరుగుదల ధోరణిని అరికట్టడానికి, సరసమైన ధరల విలువకను సాధించే సమాన్య వాతావరణంలో ప్రవేశించడానికి ఈ చర్య అత్యవసరమని ఆయన వివరించారు.

కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలు కొత్త పథకాలను చేపట్టరాదని ఆదేశించినట్టు ఆర్థిక మంత్రి వెల్లడించారు.

అయిదవ ప్రణాళిక పునఃపరిశీలనను ప్రభుత్వం పూర్తి చేసే వరకు కొత్త ఖర్చీ పెట్టుబడులు ఆమోదించరాదని కూడా నిర్దేశించినట్టు ఆయన తెలియజేశారు.

వచ్చే సంవత్సరం మొత్తం లోటు 1432 కోట్ల రూపాయలుగా వుండగలదని. విదేశీ మారక ద్రవ్యం నిల్వల హామీపై 800 కోట్ల రూపాయల మేరకు ప్రత్యేకమైన అప్పులు సేకరిస్తే 632 కోట్లు నికరపు లోటు తేలగలదని ఆయన తెలియజేశారు.

ద్రవ్యోల్బణానికి దారి తీయకుండా, హెచ్చు మొత్తాలలో వస్తువులను దిగుమతి చేసుకొనే ఎత్తిలోనే 800 కోట్ల రూపాయల మేరకు విదేశీమారక ద్రవ్యంపై పరపతి పొందడానికి సంకల్పించినట్టు ఆయన వివరించారు.

మిగతా 3వ పేజీలో

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

(కోట్ల రూపాయలలో)

	1976-77 బడ్జెట్	1976-77 సవరించిన రూపంలో	1977-78 బడ్జెట్
రెవిన్యూ			
ఆదాయం	8219	8507	9279
ఖర్చు	7690	8554	9408
	+ 529	-47	-129
పెట్టుబడి			
రాబడి	4423	5252	5631
వ్యయం	5280	5630	6134
	— 857	— 378	— 503
మొత్తం లోటు	328	425	632

విదేశీ వ్యవహారాలలో పూర్వవాగ్దానాల అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 28—విదేశాలలోసంబంధాల విషయంలో పూర్వపు ప్రభుత్వంచేసిన వాగ్దానాలన్నింటిని శ్రీ మొరార్జీదేశాయి ప్రభుత్వం గౌరవిస్తుంది.

మార్చి 25 వ తేదీన అధికారంలోకి వచ్చిన మొరార్జీ ప్రభుత్వం విధానాలను వివరిస్తూ నేడు పార్లమెంటులో చేసిన ప్రసంగంలో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి ఈ విషయాన్ని వెల్లడించారు.

సహనత్వం, అచ్చి పుచ్చుకోవడాల ప్రాతిపదికపై పొరుగు దేశాలన్నింటితోను ప్రమంచంలోని ఇతర దేశాలతోను తమ ప్రభుత్వం స్నేహ సంబంధాలను కాపాడుకోవాలని కోరుతున్నదని శ్రీ జట్టి వెల్లడించారు.

విదేశాంతరిక్షంలో నూడిన, వాస్తవమైన అలీన విధానాన్ని అవలంబించగలమని అయన ఉద్ఘాటించారు.

చర్చి సాధారణంలో తమ ప్రభుత్వం అధ్యక్షత్వంలో ఇక్కడ అలీన దేశాల సమన్వయ సంఘం సమావేశం జరుగనున్నందుకు శ్రీ జట్టి హర్షాన్ని వెలిబుచ్చారు.

వర్ధమాన దేశాలన్నింటిలోను అర్థిక, సాంస్కృతిక సహకారాన్ని సంబంధాలను పటిష్ట మొనరించుకోవడం పట్లకాను "ప్రత్యేక శ్రద్ధ" వహించగలమని అయన తన ప్రసంగంలో తెలిపారు.

గోదావరినదీ తీరంలో యువతి శవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, మార్చి 28— గత శుక్రవారం రాత్రి ఇక్కడి గోదావరి నదీ తీరంలో 20 సంవత్సరాలలోపు వయస్సుగల అందమైన యువతి యువతి హత్య గావింపబడినట్టు వారిచే అనుమానం వ్యక్తమవుతోంది. మృతురాలి ఛాతీపై రెండు కత్తిపోట్లు వున్నట్టు కనబడిందని వారు పేర్కొన్నారు.

పోలీసు వింటనాడు జరిపి కేసుకు సంబంధించి నిమిత్తం గవర్నమెంటు లక్ష్యప్రకటించారు.

సెలవు

"శ్రీరామనవమి" పండుగ సందర్భంగా 29-3-77 మంగళవారం మా కార్యాలయానికి సెలవు. కనుక 30-3-77 బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 31-3-77 గురువారం.

—బిజినెస్ మేనేజర్.
ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కాశ్మీర్‌లో గవర్నర్ పాలన

కాశ్మీర్‌లో రెండేళ్ళకు పైగా అధికారంలో వున్న షేక్ అబ్దుల్లా ప్రభుత్వం స్థానంలో గవర్నర్ పరిపాలన ఏర్పడింది. ఉన్నట్టుండి ఈ మార్పు ఎందుకు జరిగినట్టో అర్థం కావడంలేదు.

కాశ్మీర్ రాజకీయాలలో చాలా కాలంగా షేక్ అబ్దుల్లా ఒక కోరకరాని కొయ్యగా వుంటూ వచ్చారు. ఆయనతో సుదీర్ఘంగా చర్చలు జరిపిన తర్వాత అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆయనతో ఒక ఒడంబడికకు వచ్చింది. అప్పటిలో ముఖ్యమంత్రిగా వున్న సయ్యద్ మీర్ కాశిం వైదొలగారు. షేక్ అబ్దుల్లా ముఖ్యమంత్రి పదవిని స్వీకరించారు. కాశ్మీర్ అసెంబ్లీలో కాంగ్రెసుదే మెజారిటీ. దాని సమర్థనతో కడచిన రెండేళ్ళుగా అబ్దుల్లా ప్రభుత్వం సక్రమంగానే కొనసాగింది.

షేక్ అబ్దుల్లాకు కాశ్మీర్ రాజకీయాలలో ఒక ముఖ్యపాత్ర వున్నది. అందువల్ల ఆయనను సంతృప్తిపరచడంతో మొత్తంపై కాశ్మీర్ రాజకీయాలు చాలవరకు ప్రశాంతంగానే వున్నాయని పలువురు భావించడం జరిగింది.

ఈ పరిస్థితిలో గత శుక్రవారంనాడు కాశ్మీర్ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ వున్నట్టుండి అబ్దుల్లాకు తన సమర్థనను ఉపసంహరించుకున్నది. అబ్దుల్లా ప్రభుత్వం సెక్యులర్ విధానాలకు, అభ్యుదయ విధానాలకు కట్టుబడి వుండలేదని, ఇంకా ఏవేవో ఆరోపణలను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చేసింది. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం స్థానంలో జనతా పార్టీ ప్రభుత్వం వచ్చింది. ఉత్తర భారతదేశంలో కాంగ్రెసు ఎంతో అపఖ్యాతి పాలై వున్నది. ఇప్పుడు వివిధ రాష్ట్రాలలో వున్న కాంగ్రెసు ప్రభుత్వాలు పయితం ఎత్తో కొంత అస్థిరత్వానికి గురికాగలసూచనలున్నవని కొందరు భావిస్తున్నారు. అయినప్పుడు, కాశ్మీర్‌లో సుస్థిరంగా నడుస్తున్న ప్రభుత్వాన్ని కాంగ్రెసు పార్టీ తనకు తానే ఎందుకు సంక్షోభంలోకి నెట్టవలెనో తేలియడంలేదు.

కాంగ్రెసు పార్టీ తన సమర్థనను ఉపసంహరించుకొనడంతో ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా అసెంబ్లీని రద్దు చేసి తిరిగి ఎన్నికలు జరపవలసిందిగా గవర్నరుకు సిఫారసు చేశారు. ఈ సిఫారసును గవర్నరు ఆమోదించి రాష్ట్రంలో పరిపాలనా బాధ్యతలను తానే స్వీకరించారు.

అసెంబ్లీలో మెజారిటీ లేని ముఖ్యమంత్రి చేసిన సిఫారసును గవర్నరు ఆమోదించనక్కర లేదని, కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని తనకు ఇవ్వాలని కాంగ్రెసు పార్టీ వాదించింది. కాని, ఈ విషయంలో కాశ్మీర్ రాజ్యాంగానికి, భారత రాజ్యాంగానికి తేడా వున్నదని, ముఖ్యమంత్రి సిఫారసును గవర్నరు అంగీకరించవలసిందేనని అబ్దుల్లా వాదం. చివరకు అబ్దుల్లా వాదాన్నే గవర్నరు అంగీకరించారు.

ఏమైనా, కాశ్మీర్‌లోని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఈ సంక్షోభానికి కారణం కావడం పూర్తిగా అనవసరమని అనిపించక తప్పదు. ఉత్తర భారతదేశంలో కాంగ్రెసుకు అనుకూల వాతావరణం లేని పరిస్థితిలో కాశ్మీర్‌లో కూడా షేక్ అబ్దుల్లాను, ఆయన పక్షాన్ని ఎందుకు వ్యతిరేకం చేసుకోవలసి వచ్చిందో తెలియదు.

కాశ్మీర్‌లో నిజాయితీ పరిపాలనకు రాష్ట్ర గవర్నర్ హామీ

జమ్మూ, మార్చి 28 — జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో నాయితీతో కూడిన స్వచ్ఛమైన పరిపాలనను రాష్ట్ర ప్రజలకు అందివ్వగలనని గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా హామీ ఇచ్చారు.

విన్న రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత శ్రీ ఝా ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో గవర్నరు పరిపాలన శాశ్వతమైన ఏర్పాటు యాత్రమే నని స్పష్టపరిచారు. అయితే అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనేది తను ఇప్పుడే చెప్పజాలనని ఆయన అన్నారు.

నీతి సత్యసత్యాలు

భగవంతునికి భయం పట్ల ఎటువంటి అభిప్రాయం వుందో తెలుసుకోవాలనుకుంటే దాన్ని ఎవరికిచ్చాడో వారిని చూస్తే చాలు.

—న్యూ ఇంగ్లండులో ఒక సామెత

బ్లాక్ మార్కెటీర్లపై కఠిన చర్యలు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ హెచ్చరిక

కొచ్చిన్, మార్చి 28 — రాష్ట్ర మంత్రి వర్గంలో కొత్త మంత్రులను చేర్చుకొనే ముందు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అనుమతి పొందడానికి కాంగ్రెస్ మంత్రుల పేర్ల జాబితాను తీసుకొని ఏప్రిల్ ఒకటవ తేదీన అనుకి ఢిల్లీ వెడతానని కేరళ ముఖ్యమంత్రి శ్రీ కె. కరుణాకరన్ విన్న ఇక్కడ చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతూ, ఆత్యయిక పరిస్థితి ఉపసంహరించడాన్ని అవకాశంగా తీసుకొని ఎత్యావసర వస్తువుల ధరలను పెంచే వ్యాపారస్తులపైన బ్లాక్ మార్కెటీర్లపైన ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంటుందని శ్రీ కరుణాకరన్ చెప్పారు.

పరిస్థితిని గురించి వ్యాపారస్తులతో చర్చించవలసిందని, ఆహారధాన్యాల ధరలను తగ్గించడానికి ఆత్యయిక పరిస్థితి ముందున్న ప్రత్యేకాధికారాలన్నింటిని వినియోగించవలసిందని జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వం పద్దు తగినన్ని నియ్యం ఇతర ఆహారధాన్యాల నిల్వలు వున్నాయని, యిప్పుడు ఇస్తున్న నియ్యం రేషన్‌ను తగ్గించడం జరిగిందని ఆయన చెప్పారు.

కేంద్ర రైల్వే మంత్రికి అభినందనలు

విజయవాడ, మార్చి 28 — రైల్వే మంత్రిగా శ్రీమధు దండావతె పదవిని స్వీకరించిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ రైల్వే ఉద్యోగుల షెడ్యూల్డు కులాల సంఘం విజయవాడ డివిజనల్ కార్యదర్శి శ్రీ కె. కరుణాకరరావు చిత్తరంజన్‌దాస్ టెలిగ్రాం పంపారు.

దేశంలో వ్యవసాయాభివృద్ధికి నూతన వ్యూహం

మన దేశ జనాభా 1976 లో 60 కోట్లు అని అంచనా వేయగా, వారిలో 80 శాతం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. గ్రామీణులలో 72 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలో సాగుభూమి విస్తీర్ణం 16 70కోట్ల హెక్టార్లు కాగా, దీనిలో 75 శాతంభూమిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతున్నది.

భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ప్రధానమైనది. అయితే, అప్పుడప్పుడు దేశం దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొని, ఫలితంగా వ్యవసాయోత్పత్తి దెబ్బతింటున్నది 1965-66, 1966-67 లో దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనితో వ్యవసాయాభివృద్ధికి నూతన వ్యూహాన్ని రూపొందించవలసిన అవసరం ఏర్పడింది.

అధిక దిగుబడి రకాలను ఎక్కువగా సాగుచేయడం, ఎరువులు బాగా వినియోగించడం, సస్యరక్షణ చర్యలు, ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి మొదలయినవి ఈ కొత్త వ్యూహంలోని అంశాలలో కొన్ని.

ఈ వ్యూహం గణనీయమైన ఫలితాలు సాధించింది ఈ కొత్త వ్యూహం ప్రారంభించడానికి ముందు 1964-65లో 890 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధించగా, అతర్వాత 1970-71లో 1084 లక్షల టన్నుల రికార్డు స్థాయి ఉత్పత్తి సాధించబడింది. అయితే, దుర్భిక్షం, వరదల వంటి పరిస్థితుల కారణంగా 1971-72లో ఆహారోత్పత్తి తగ్గింది. ఆ ఏడాది ఉత్పత్తి 1052 లక్షల టన్నులకు పడిపోయింది. 1972-73లో మళ్ళీ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు సంభవించి, ఉత్పత్తి 970 లక్షల టన్నులకు పడిపోయింది. అయితే, 1973-74లో ఆహారధాన్యాల ఉత్పత్తి బాగా పెంపొంది, 1096 లక్షల టన్నులకు చేరుతున్నది. 1975-76లో ఆహారధాన్యాల ఉత్పత్తి 1180 లక్షల టన్నుల రికార్డు స్థాయికి చేరుతున్నది. 1976-77 లో కూడా ఉత్పత్తి ఇంతకు తక్కువ వుండదని భావించబడుతున్నది.

ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు సంభవించాయి. వ్యవసాయ రంగంలో కొత్త ఎద్దడులను అవలంబించడం వల్ల రైతులు మంచి అనుకూలత ప్రదర్శించారు. అధిక దిగుబడి వంగడాలు, ఎరువులు, అధునిక వ్యవసాయ పనిముట్లకు గిరాకీ పెరిగింది.

కృత్రిమ మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రం

చిన్ననీటి పారుదల సౌకర్యాలు

వ్యవసాయాభివృద్ధికి నూతన వ్యూహాన్ని ప్రారంభించినప్పటి నుంచి, చిన్న నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి, భూగర్భజల వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. అయిదవ ప్రణాళికలో రాష్ట్ర రంగంలో చిన్న నీటి పారుదల పథకాల కోసం 76125 లక్షలు కేటాయించారు. 1974-75 లో చిన్ననీటిపారుదల కార్యక్రమాలద్వారా 8 లక్షల హెక్టార్లకు అదనంగా నీటివసతిసౌకర్యం కల్పించారు. 1975-76 లో ప్రయివేటు గొట్టపు బావుల సంఖ్య 93 వేల నుంచి 12 లక్షలకు పెరగగలదని, పంపుసెట్ల సంఖ్య 28 లక్షలకు పెరగగలదని భావించబడుతున్నది.

రసాయనిక ఎరువులు

రసాయనిక ఎరువుల వినియోగం 1950-51లో లక్ష టన్నులు వుండగా, 1965-66లో 8 లక్షల టన్నులకు పెరిగింది 1975-76లో ఎరువుల వినియోగం 27 లక్షల టన్నులకు పెరిగింది, 1976-77లో 34లక్షల టన్నులకు పెరగగలదని భావించబడుతున్నది.

సస్యరక్షణ

సస్యరక్షణ చర్యలు కూడా తీవ్రంచేశారు. 1973-74లో క్రిమి సంహారక మందులవినియోగం42.008మెట్రిక్‌టన్నులు కాగా 1975-76లో 56,000 కు పెరిగింది. 1974-75 లో 645 లక్షల హెక్టార్లలో సస్యరక్షణ చర్యలు అమలు జరిపారు. 1976-77 లో 780 లక్షల హెక్టార్లకు పెరగగలదని భావించబడుతున్నది.

వ్యవసాయదారులకు వ్యవసాయ పరికరాలు, సాంకేతిక సర్వీసులు అందజేయడానికి ఆగ్రో సర్వీసు సెంటర్లు నెలకొల్పారు. వ్యవసాయ పరిశ్రమల సంస్థ రైతులకు కావలసిన ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు, గొట్టపు బావులు త్రవ్వే రిగ్‌లు, మరనాగళ్ళు అద్దెకు సప్లయి చేస్తున్నది. ట్రాక్టర్ల వినియోగం 1966 లో 54 000 వుండగా 1974-75 ఆఖరుకు 2,49,000కు పెరిగింది.

1977 మార్చి 29 మంగళవారం	1977 మార్చి 30 బుధవారం
శ్రీ పింగళనామ సంవత్సర చైత్ర శు॥ నవమి: మ॥ 1.35 పునర్వసు: మ॥ 2_12 వర్జ్యం: రా॥ 10_46 నుంచి 12_16 వరకు	శ్రీ పింగళనామ సంవత్సర చైత్ర శు॥ దశమి:మ॥ 2_12 పుష్యమి: సా॥ 3_25 వర్జ్యం: తె॥ 4_31 లకు

చిత్రసీమ

నవరసభరిత వర్ణచిత్రం "బంగారు బొమ్మలు"

తెలుగు చలనచిత్ర రంగంలో జగపతి సంస్థకు ఒక ప్రత్యేక స్థానం వున్నది. ఆ సంస్థ వల్ల, ఆ సంస్థ నిర్మించే చిత్రాల వల్ల ప్రేక్షక లోకంలో కూడా విశేషమైన ఆదరాభిమానాలున్నాయి. ఎంత ఖర్చైనా సెను కాడక తను అనుకున్న ఎఫెక్ట్ వచ్చే వరకూ (చిత్ర నిర్మాణంలో) ఎట్టుపిడువని వ్యక్తి, ఆ సంస్థ అధినేత శ్రీ వి. బి. రాజేంద్ర ప్రసాద్. ప్రస్తుతం జగపతి ఆర్ట్ పిక్చర్స్ పతాకం క్రింద ఆయన స్వయంగా దర్శకత్వం వహించి నిర్మించిన నవరసభరిత వర్ణచిత్రం "బంగారు బొమ్మలు" ఏప్రిల్ 14 న అన్నపూర్ణా ద్వారా విడుదల కాబోతున్నది.

ఈ సందర్భంగా, శ్రీ రాజేంద్రప్రసాద్ ఇటీవల నగరంలోని పాత్రికేయులను ప్రత్యేకంగా తమ కార్యా

"బంగారు బొమ్మలు"లో అక్కినేని, మంజుల

లయానికి ఆహ్వానించి, చిత్రంలోని విశేషాలను వివరించి, పాటలను వినిపించారు. 'బంగారు బొమ్మలు' చిత్రం మరేయితర చిత్రాలకి ఆధారం కాదని, నాలుగేళ్ళ క్రితం తాను స్వయంగా రూపకల్పన చేసుకున్న కథని రాజేంద్రప్రసాద్ చెప్పారు. ఈ చిత్రాన్ని జూన్, జూలై ప్రాంతాలలో తనేంద్ర హీరోగా హిందీలోకూడా నిర్మించదలచినట్లు ఆయన చెప్పారు.

"బంగారు బొమ్మలు"లో అక్కినేని, మంజుల నాయకా నాయికలుగా నటించగా, జగ్గయ్య, సత్యనారాయణ, బాపు గోపాలరావు, అంజలీదేవి, సూర్యకాంతం, ఛాయాదేవి ఇతర ముఖ్య భూమికలను దరించారు. ఆత్రేయపాటలు, మహాదేవన్ సంగీతం, వెంకటరత్నం ఛాయాగ్రహణం, కృష్ణారావు కళాదర్శకత్వం ప్రత్యేక ఆకర్షణలు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ అభివృద్ధికి విస్తృతావకాశాలు

విజయవాడ సదస్సులో మంత్రి శ్రీ నరసప్ప వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 28 — రాష్ట్రంలో పంచదార పరిశ్రమ అభివృద్ధికి అపారమైన అవకాశాలు వున్నాయని చక్కెర కర్మాగారాల మంత్రి శ్రీ కె. వి. నరసప్ప చెప్పారు.

నేటి ఉపయం ఇక్కడ సాంకేతిక నిపుణుల సంఘం ఆటోమేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ గురించి ఏర్పాటు చేసిన అఖిల భారత సదస్సును శ్రీ నరసప్ప ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు, ఆంధ్ర సుగర్స్ (తణుకు) జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. వి. రామయ్య అధ్యక్షత వహించారు.

దేశంలో చక్కెర పరిశ్రమ అభివృద్ధికి మొదటి నుంచి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగానే వున్నదని శ్రీ నరసప్ప తెలిపారు. సంకల్పించిన కర్మాగారాలు కూడ రూపం దాల్చినపుడు రాష్ట్రంలో చక్కెర ఫ్యాక్టరీల సంఖ్య 41 కాగలదని ఆయన వివరించారు.

దేశంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని ఆయన వివరిస్తూ, 22 పంచదార కర్మాగారాలతో నాలుగవస్థానం ఆక్రమిస్తున్నామని. చక్కెర ఉత్పత్తిలో కూడ రాష్ట్రం నాలుగవ స్థానం పొందిందని మంత్రి చెప్పారు.

విశాలమైన ప్రాంతం, వివిధ నీటిపారుదల పథకాలకింద సాగులోకి వస్తున్నందున చెరకు విస్తీర్ణం పెరుగడానికి, చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి, గ్రామీణ ఆర్థికాభివృద్ధి వేగంగా సాగడానికి అపారమైన అవకాశాలు రాష్ట్రంలో వున్నాయని ఆయన చెప్పారు. చెరకు దిగుబడిని శాస్త్రీయపద్ధతిలో ఎక్కువ చేయడానికి జరుగుతున్న పరిశోధనాక్షేత్రాలని ఆయన వివరించారు.

చెరకు దిగుబడి, చక్కెర ఇతర ఉత్పత్తుల తయారీలో తమకు లోనివి అంధ్ర సుగర్స్, ఉయ్యూరులోని కె. వి. పి. సంస్థ చేస్తున్న కృషిని మంత్రి విశేషించి శ్లాఘించారు.

సదస్సు చర్చనీయాంశమైన ఆటోమేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ గురించి మంత్రి ప్రస్తావించి, చక్కెర పరిశ్రమను ప్రాసెసింగ్‌లో సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ అంశంపై మరింతగా దృష్టిని కేంద్రీకరించవలసిందిగా సాంకేతిక నిపుణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సు విశేషాలు చక్కెర పరిశ్రమ అభివృద్ధికి దోహదం కావాలని ఆయన ఆశించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ వి. వి. రామయ్య తమ అధ్యక్షోపన్యాసంలో, చక్కెర దిగుబడి పీలైనంత ఎక్కువగా సాధించడం, అదే సమయంలో పరిశ్రమ పెంపొందించడం లక్ష్యం కావాలన్నారు. ఆటోమేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అవశ్యకతను చాలాకాలం క్రితమే గుర్తించినప్పటికి పెక్కు పరిశ్రమలను దిగుమతి చేసుకొనవలసి వున్నందున అమలు జరపడం సాధ్యంకాలేదన్నారు.

అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, అత్యంత ఆధునికమైన పరికరాలు కూడ దేశీయంగానే లభ్యమవుతున్నాయని, అదే విధంగా వీటిని నిర్వహించగల నిపుణులు కూడ లభ్యంఅవుతున్నారని శ్రీ రామయ్య తెలిపారు.

ఆటోమేషన్ ఆవశ్యకతను ఆయన వివరిస్తూ, పరిశ్రమలను కంట్రోల్ చేయడం, పాళ్ళు సక్రమంగా కలపడంవంటి విషయాలలో అత్యంత జాగ్రత్తగా లేకపోతే నాసిరకం చక్కెర ఉత్పత్తిఅయ్యే అవకాశం వున్నదని, అందువల్ల యాంత్రికంగా ప్రొసెస్ జరిగితే ఇట్టి అవకాశాలు వుండవని తెలిపారు.

చక్కెర కర్మాగారాల నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు, పరికరాల ఉత్పత్తిదారులు ప్రతినిధులు కూడా పాల్గొంటున్న ఈ సమావేశం విజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం ద్వారా ప్రయోజనకరమైన నిర్ణయాలు చేయగలిగిన్న ఆశాభావాన్ని శ్రీ రామయ్య వ్యక్తం చేశారు.

కేంద్ర వ్యవసాయ శాఖలోని చక్కెర విభాగానికి చెందిన అదనపు ప్రధాన డైరెక్టరు శ్రీ ఎ. జి. మోహనరావు ప్రధానోపన్యాసం చేస్తూ, దళలవారీగా ఇన్‌స్ట్రుమెంటేషన్, ఆటోమేషన్‌ను చక్కెర కర్మాగారాలు చేపట్టాలని, తద్వారా ఉత్పాదకశక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్లారిఫికేషన్ ప్రొసెస్‌లో ప్రారంభం కావాలని ఆయన సలహా ఇచ్చారు.

జాతీయ చక్కెర సంస్థ (కాన్పూరు) డైరెక్టరు డాక్టర్ ఎస్. వి. రామయ్య, సాంకేతిక నిపుణుల సంఘం కార్యనిర్వాహకులు పలువురు వేదికపై ఆసీనులయ్యారు. 200 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

జీర్ణలిస్టులకు తాత్కాలిక భృతి

ప్రభుత్వానికి రాజస్థాన్ జర్నలిస్టుల యూనియన్ కార్యనిర్వాహక వర్గం విజ్ఞప్తి

జైపూర్, మార్చి 28 — జర్నలిస్టుల కోసం వేతనబోర్డు సిఫార్సు చేసిన తాత్కాలిక భృతిని వెంటనే ప్రకటించవలసిందిని ప్రభుత్వాన్ని కోరుతూ రాజస్థాన్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యనిర్వాహకుల వర్గం ఒక తీర్మానం చేసింది. కార్యనిర్వాహకవర్గం విన్న ఇక్కడ సమావేశమైంది. కార్యనిర్వాహకవర్గం తీర్మానం ప్రతుచింది.

జొన్న పైరుకు లద్దెపురుగు తెగులు: నివారణకు కొన్ని సూచనలు

చిత్తూరు, నెల్లూరుజిల్లాలలో ఇంకా ఇతర జిల్లాలలో ఎ. ఎస్. హెచ్. అయిదు హైబ్రిడ్ జొన్న రకంతో విత్తనాభివృద్ధి క్షేత్రాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ ఎ. ఎస్. హెచ్. హైబ్రిడు జొన్న ఇప్పుడు కంకి దశలోవుంది. ఈ జొన్న కంకులకు లద్దె పురుగు పట్టినట్టు తెలుస్తున్నది.

ఈ పురుగుల నివారణకు రైతులు పెనిన్. డి టి లాంటి మందులను వాడుతున్నారు. ఈ మందులను ఉపయోగించడం వల్ల లద్దె పురుగులమనివారించవచ్చు. కాని ఇందువల్ల విత్తనంలో మొలకెత్తే శక్తి తగ్గిపోవడానికి ఆస్కారం వుంది.

గింజలు తయారయ్యే దశలో పైరుమీద ఇటువంటి వస్త్రరక్షణ మందులు ఎక్కువగా వాడితే వీటివల్ల

పాడిపంటలు

గింజలు మొలకెత్తే శక్తి దెబ్బతినే అవకాశం వుంది. ఇందువల్ల విత్తనాలకు మంచి రకానికి చెందినవిగా ధృవీకరించే యంలో "సర్టిఫికేషన్ ఏజన్సీ" వారు వీటిని తిరస్కరించే అవకాశం కూడా కనుక ఈ దశలోపైరు మీద వస్త్రరక్షణ మందులు వాడేందుకు లద్దె పురుగులు పట్టిన బోట్ల వాటిని చేతితో ఏరింది నిర్మూలించడం మేలైన పద్ధతి. ఇందువల్ల విత్తనాలు మొలకెత్తే శక్తి తగ్గదు.

వేసవి పరిసాగు

ఈ వేసవి కాలంలో వరి సాగుచేసేవన్నగొండ, వరంగల్లు, కరీంనగర్, బూబ్‌నగర్, చిత్తూరు, కడప జిల్లాలలో ఇది నాడు బోనస్ పంట సమయం. నీటి సౌకర్యం వున్న రైతులు నారుమళ్ళు తయారు చేసుకుని, నారు పెంచి వచ్చే నెలలో నాటుకోవచ్చు. అధిక దిగుబడినిచ్చే పొట్టిరకాలు ఐ. ఇ. టి-1444, తెల్ల హంస, 70-18 లాంటి రకాల విత్తనాలు వ్యవసాయశాఖ గోదాముల నుంచి కాని, నమ్మకమైన విత్తనాల సంస్థలనుంచి కాని సేకరించుకొని, శుద్ధి చేసి, మండెకట్టి నారుమళ్ళలో చల్లాలి.

వార్తలలో వ్యక్తి

కేంద్ర ఆర్థిక మంత్రి

శ్రీ హెచ్.ఎం. పటేల్

కేంద్రంలో కొత్త ఆర్థిక మంత్రిగా నిన్న లోకసభలో తాత్కాలిక బడ్జెట్టు ప్రవేశపెట్టిన శ్రీ హీరాభాయ్ ముజిభాయ్ పటేల్ సమర్థుడైన ఐ. ఎ. ఎస్. అధికారిగా పేరుపొందారు.

గుజరాత్‌కు చెందిన శ్రీ పటేల్ బొంబాయిలోను, ఆక్స్‌ఫర్డ్‌లోను విద్యాభ్యాసం చేశారు. సింధ్‌లో డిప్యూటీ కలెక్టర్‌గాను, జిల్లా కలెక్టర్‌గాను ఆయన పనిచేశారు. అంటే కేంద్రంలో ఇద్దరు మాజీ డిప్యూటీ కలెక్టర్లు వున్నారన్నమాట. (ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ కూడా ఒకప్పుడు బొంబాయి రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేశారు.)

1936లో శ్రీ పటేల్ విదేశాలకు ట్రేడ్ కమిషనర్‌గా వెళ్ళారు. ఆ తరువాత ఆయన యుద్ధ కాలంలో ఇండియాలో ఇండియా ట్రేడ్ కమిషనర్.

ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత ఆయన కస్టమ్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, పరిశ్రమల శాఖ జాయింట్ సెక్రటరీ, సెక్రటరీ మొదలైన పదవులను నిర్వహించారు.

1947 లో శ్రీ పటేల్ కేంద్ర మంత్రివర్గం కార్యదర్శిగా పని చేశారు. కొంతకాలం ఆయన రక్షణశాఖ కార్యదర్శిగా పని చేశారు. తరువాత ఆర్థిక శాఖ కార్యదర్శిగా కూడా వున్నారు. రక్షణ శాఖ కార్యదర్శిగా వున్నప్పుడు ఆయన కాశ్మీరుపై పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంలో ఇండియా జాతీయ సైన్యాన్ని ప్రవంధానికి వివరించడానికి సమర్థంగా దోహదం చేశారు.

ఆర్థిక శాఖ కార్యదర్శిగా వున్నప్పుడు ముంద్రా కుంభకోణంలో ఆయనపై కూడా ఆరోపణలు జరిగాయి అయితే, వాటిని తర్వాత ఉపసంహరించుకోవడం జరిగింది.

శ్రీ పటేల్ కొంతకాలం గుజరాత్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడుగా కూడా వున్నారు.

—టి

దేశంలో ఆర్. ఎస్. ఎస్. పునరుజ్జీవన కృషి

శ్రీ దేవరస్ ప్రకటన

పూనే, మార్చి 28—దేశంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని పునరుజ్జీవింప చేయడానికి తాను కృషిచేయగలనని ఈ సంస్థ సర్ సంఘ్ చాలక్ శ్రీ బాలాహెబ్ దేవరస్ ఇటీవల పేర్కొన్నారు.

18నెలలకుపైగా నిషేధం కారణంగా తమ సంస్థ పట్టమైనదని, తాను దేశమంతా పర్యటించి దీని పునరుజ్జీవనానికి చర్యలు గైకొనగలనని ఆయన అన్నారు.

తమ సంస్థకు రాజకీయాలతో ప్రమేయం లేదని, ప్రజలలో దేశభక్తి, నిస్వార్థసేవ త్యాగం, క్రమశిక్షణ, సహకారంవంటి లక్షణాలను ప్రవృద్ధం చేయడమే తమ సంస్థ ఆదర్శమని ఆయన అన్నారు.

యువజన కాంగ్రెసు కేంద్ర నాయకత్వం రాజీనామా చేయాలి

—రాష్ట్ర విభాగం కార్యదర్శి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28 — మొన్న జరిగిన సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వం పట్ల ఇంటనగరాలలోని ప్రముఖ కాంగ్రెస్‌వాదులు ప్రగాఢ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ తీర్మానించారు.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. నీలయ్యగుప్త సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి కృష్ణచేజీ సంజీవయ్య, శ్రీమతి కొండా పార్వతిదేవి, శ్రీ బి.ఎం. రాజ్, శ్రీమతి రాజమణిదేవి ప్రభృతులు సమావేశానికి హాజరయ్యారు.

కడచిన పదకొండు సంవత్సరాలలో శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన భారత దేశం ఇంతకుముందెన్నడూ ఎరుగని కీర్తిని సంపాదించింది. చైతన్యవంతమయిన ఆమె నాయకత్వాన ప్రజాస్వామ్యానికి, సెక్యులరిజానికి, సోషలిజానికి దేశంలో గట్టి పునాదులు పడినాయని తీర్మానంలో ప్రస్తుతించారు.

ఆమ ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ కి, సమాచారశాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీకి, కార్మికమంత్రి శ్రీ రవీంద్రవర్మకు సంఘం కార్యనిర్వాహకవర్గం తీర్మానం ప్రతులు చింది.

ఇండియా యువజన కాంగ్రెసు సలహా సుందరి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాలు యువజన కాంగ్రెసును అన్ని స్థాయిలలోను పునర్ వ్యవస్థీకరించడానికి చర్యలు తీసుకుని, యువజన కాంగ్రెసును పటిష్టంగాను, శక్తివంతంగాను రూపొందించాలని కోరారు.

యువజన కాంగ్రెసులోని ఒక వర్గం మొన్న ఒక ప్రకటనలో శ్రీమతి అంబికా సోని రాజీనామాను ఆమోదించవలసిన శ్రీమతి ఇందిరా గాంధికి, శ్రీ డి. కె. బారువాకు విజ్ఞప్తి చేసింది.

జనవాక్యం

మాజీ డిప్యూటీలకు మరల ఉద్యోగాలు

అత్యయిక పరిస్థితి కాలంలో కొందరు ఉద్యోగులను ఎదో ఒక విషిత్ర సంస్థకు అనుబంధించి రాజ్యాంగం 311 (2) (సి) ఆర్టికల్ కింద ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసి, అరెస్ట్ చేశారు. ఉద్యోగులు విధుదైనా వారిని ఉద్యోగాలలో నియమించుకోలేదు.

వారి కుటుంబాలు ఆర్థికంగా దిక్కుతోచని దయనీయమైన స్థితిలో వున్నాయి.

ప్రభుత్వంవారు వెంటనే ఇటువంటి ఉద్యోగులను మరల ఉద్యోగాలలో నియమిస్తూ ఉత్తర్వులు చేయగలరని ఆశిస్తున్నాము.

ఎం. వేణుగోపాల్, కె. సాంబమూర్తి, మాజీ డిప్యూటీలు, అనంతపురం

విద్యుచ్ఛక్తి కార్యాలయం

ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేలు తాలూకాల వారు ప్రతి పనిమీద కడపలోని డివిజనల్ ఎంక్వైరీ ఇంజనీరింగ్ ఆఫీసుకు వెళ్ళడం చాల బాధలతోకూడిన విషయంగా వున్నది.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డువారు ప్రొద్దుటూరులో సరయిన భవనం అందుబాటులో వుంటే కడపనుంచి డివిజనల్ ఆఫీసును ప్రొద్దుటూరుకు తరలించగలమని తెలిపినట్టు తెలుస్తున్నది.

ఇదివరకు ఎలక్ట్రికల్ రెవిన్యూ ఆఫీసు వున్న భవనం ఖాళీగా, ప్రస్తుత ఆఫీసుకు యోగ్యమయినదిగా వున్నది. బోర్డువారు వెంటనే ఆఫీసు మార్పుకు తగిన చర్యలను తీసుకోవలసిన కోరుతున్నాము.

ఇక్కడ సబ్‌స్టేషన్‌ను ఏర్పరచి నేరుగా కనె

రక్షణ మంత్రిగా శ్రీ జగ్‌జీవన్‌రామ్

శ్రీ బహుగుణకు కెమికల్స్, శ్రీ ఫెర్నాండెజ్‌కు కమ్యూనికేషన్స్, శ్రీ రాజ్‌నారాయణ్‌కు ఆరోగ్యం, శ్రీ బాదల్‌కు వ్యవసాయం

న్యూఢిల్లీ. మార్చి 27— ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో చేరాలని నిర్ణయించుకున్న ప్రజాస్వామ్య కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్‌కు రక్షణశాఖను, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హేమవతి నందన్ బహుగుణకు రసాయనాలు, ఎరువుల శాఖను అప్పగించినట్టు నేటి రాత్రి రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ బ్రిజ్‌లాల్ వర్మకు పరిశ్రమల శాఖను, శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు కమ్యూనికేషన్స్ శాఖను అప్పగించారు.

రాయ్‌బరేలి నియోజకవర్గంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీపై చెప్పిన విజయం సాధించిన శ్రీ రాజ్ నారాయణ్‌కు ఆరోగ్యం, కుటుంబనియంత్రణ శాఖను కేటాయించారు.

శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్‌కు వ్యవసాయం, నీటి పారుదల శాఖలను అప్పగించారు. నిన్న ప్రకటించిన ఖాతాలలో శ్రీ బాదల్‌కు కమ్యూనికేషన్స్ శాఖను కేటాయించారు. అయితే నేడు ఆ శాఖను శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు కేటాయించి శ్రీ బాదల్‌కు వ్యవసాయం, నీటి పారుదల శాఖను అప్పగించారు.

ప్రధాన మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ సలహాపై తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి.డి. జట్టి ఈ శాఖలను ఆయా మంత్రులకు కేటాయించినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటన పేర్కొంటున్నది.

శ్రీమతి గాంధి వెండి చిత్రపటాల కొనుగోలుపై కౌన్సిల్‌లో వాదోపవాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. మార్చి 27 — మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వెండి చిత్రపటాలను రాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేసిందనే అంశంపై రాష్ట్ర శాసనమండలిలో శాసన సభ్యులమధ్య వాదోపవాదాలు చెలరేగాయి.

మొన్న సాయంత్రం ఆసుబంద పద్దులపై చర్చజరుగుతున్నపుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ(జనతాపార్టీ) ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, నీటివనరులశాఖ చీఫ్ ఇంజనీరు కార్యాలయానికోసం ఈ చిత్రపటాలు కొనుగోలు చేశారని, ప్రతి కార్యాలయం ఈ చిత్రపటాలను కొనుగోలు చేసితీరాలని ఉత్తరువులు సైతం జారీచేయడం జరిగిందని పేర్కొని,ఆ ఉత్తర్వులను సభలో చదివి వినిపించారు.

మంత్రులకు అంత ప్రేమే వుంటే ఒక్కొక్కరు పది బొమ్మలు చేయించుకొనండి.వెండితో నేకాదు బంగారుబొమ్మలు చేయించుకొండి. వజ్రాలు పొదిగించి మెడలో వేసుకొండి కాని పన్ను చెల్లింపు దార్ల డబ్బు ఇలావృధావరచడం భావ్యమా? అని ఆయన తిరిగి ప్రశ్నించారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు (కాం) ఈ వాదాన్ని అడ్డుకొంటూ సత్యసాయిబాబా బొమ్మలు కాదుండ్ జట్టీని నడిపిన నాయకులాలి బొమ్మలండి అని అన్నారు. శ్రీ యజ్ఞనారాయణ ప్రధానిని అగౌరవపరుస్తున్నారన్నారు.

శ్రీ ఎం. చెంగల్‌రెడ్డి (కాం) మాట్లాడుతూ మీరు కూడా ఇక మురార్జీ బొమ్మలు పెడితారుకదా? ప్రధానమంత్రి చిత్రాలను కార్యాలయాల గోడలకు అలంకరించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు.

శ్రీ యజ్ఞనారాయణ: మేము అలాంటి పనులు చేయమండి. శ్రీ ఎం. మాధవరావు (ఉపాధ్యాయ ప్రతినిధి) ప్రసంగిస్తూ, ఈ చిత్రపటాల విషయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధి తన తండ్రి పండిత నెహ్రూ వెలకొల్పిన ఆదర్శాన్ని అతిక్రమించారన్నారు.

పండిత నెహ్రూ బ్రతికివున్న కాలంలో సుప్రసిద్ధ శిల్పి దేవీ ప్రసాద్‌రాయ్‌చేత జవహర్ విగ్రహాన్ని చెక్కించాలన్న ప్రతిపాదన రాగా దానికి ఆయన అంగీకరించి నప్పటికి తన జీవితకాలంలో ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించకూడదు అన్నవరకు విధించినట్టు శ్రీ మాధవరావు తెలిపారు.

అనంతరం రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ విడతల రంగారెడ్డి ప్రభుత్వ తర్కాన్ని సమర్థిస్తూ దేశనాయకులు అందరిలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అత్యుత్తమ నాయకురాలు అని అన్నారు.

తమ మంత్రిత్వ శాఖల కార్యదర్శులతో శ్రీ ధారియా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 27—కేంద్ర వాణిజ్య, సివిల్ సప్లయిస్, సహకారశాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు తమ మంత్రిత్వ శాఖల కార్యదర్శులను కలుసుకొని, ఎన్నికల ప్రచార సందర్భంలో జనతాపార్టీ ప్రజలకు యిచ్చిన హామీలను గురించి తెలియ జేశారు.

శ్రీ ధారియా మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ వై. బి. చవాన్, శ్రీ సయద్ మీర్ ఖాసిమ్‌లను కూడా కలుసుకొన్నారు.

రైల్వే బడ్జెట్

(1వ పేజీ తరువాయి)

నిల్చిందిలో సంబంధాల విషయమై శ్రీ దండావతే ప్రస్తావించి, యజమాని-కార్మిక సంబంధాలలో చైతన్యపూరితమైన నూతనదృక్పథం, ప్రవేశపెట్టడానికి పాటుపడగలమని చెప్పాడు.

ఆరుగుదల ఖాతాకు 1977-78 లో 140 కోట్లు జమచేయాలని సంకల్పించినట్టు తెలిపాడు. 1976-77 లో ఈ ఖాతాకు 130 కోట్లు జమచేయడం జరిగింది.

ఇప్పుడు సమర్పించిన అంచనాలు వచ్చే ఆర్థిక సంవత్సరం అంతటికి ఉద్దేశించినవని శ్రీ దండావతే చెప్పారు. అయితే ఈ వర్తమాన ఆర్థిక సంవత్సరం ముగియడానికి వ్యవధి ఎంతో లేనందున చర్చలకు అవకాశం లేదని, అందువల్ల 1977-78లో మొదటి నాలుగు మాసాలకు ఖర్చులను (ఓట్ ఆన్ అకౌంట్) ఆమోదానికి యివ్వవలసినదిగా సభను కోరారు

మిగతా కాలానికి ఖర్చులను తర్వాత విడిగా సభ ఆమోదానికి పెట్టగలమని ఆయన చెప్పారు.

మరి 10 మంది లోక్‌సభ సభ్యులు ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ. మార్చి 28— పది మంది కొత్త లోక్‌సభ సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో కేంద్ర మంత్రి శ్రీ హెచ్. ఎస్. బహుగుణ, ముస్లింలీగ్ నాయకుడు ఇబ్రహీం సులేమాన్ సేట్ వున్నారు.

రాష్ట్రపతి భవన్‌లో పదవీ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న దృశ్యం

ప్రజల కోర్కెల మేరకు వివిధ అక్రమాలపై దర్యాప్తు

రైల్వే మంత్రి శ్రీ దండావతే హామీ

బొంబాయి, మార్చి 27— ప్రజలు కోరిన ఏ అంశాల గురించి అయినా సరే కేంద్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం విచారణ జరిపించగలదని రైల్వే మంత్రి శ్రీ మధు దండావతే నేడు ప్రజలకు హామీ యిచ్చారు.

బొంబాయి శివాజీ పార్కులో ఏర్పాటైన జనతాపార్టీ విజయోత్సవ మహాసభలో శ్రీ దండావతే ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు చేసిన అన్యాయాలన్నింటిపైన ప్రభుత్వం విచారణ జరిపించి ప్రజలకు న్యాయం చేకూర్చగలదని ఆయన హామీ యిచ్చారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ రాజీనామాచేయాలని శ్రీ దండావతే గట్టిగా కోరారు.

పాకిస్తాన్‌లో పలు చోట్ల ప్రేలుళ్ళు

ఇస్లామాబాద్, మార్చి 27— పంజాబ్‌లోని అనేక నగరాలలో నిన్న ప్రేలుళ్ళు చెలరేగాయని, ముంగ్ పట్టణంలో బాంబు ప్రేలుడు ఫలితంగా ఒక బాలుడు మరణించాడని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనసూచిస్తున్నది.

ఒక్క రావల్పిండిలోనే ఆరుచోట్ల ప్రేలుళ్ళు సంభవించినట్టు ప్రతిపక్ష పత్రిక ఒకటి ప్రకటించింది. అయితే అధికార వర్గాలవారు ఈ వార్తను ధృవపరచలేదు.

నిన్న ప్రతిపక్షాల విడుపును పురస్కరించుకొని అనేక నగరాలలో హర్తాళ్ జరిగిన ఫలితంగా పౌరజీవనం స్తంభించిపోయినది.

ఇటీవలి ఎన్నికలలో అక్రమాలు జరిగాయని, వాటిని రద్దుచేసి కొత్త ఎన్నికలు జరపాలని ప్రతిపక్షాలు ఇటీవల ఆందోళన ప్రారంభించాయి ప్రతిపక్షాల నాయకులను అరెస్టుచేసి, భుట్టో ప్రభుత్వం దమన కాండను పాల్పడడంతో ఈ అల్లర్లు చెలరేగుతున్నాయి

అసెంబ్లీ సభ్యత్వానికి శ్రీ పి. వి. రాజీనామా

హైదరాబాద్. మార్చి 27— లోకసభకు ఎన్నికైన వ్యవస్థా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అసెంబ్లీలో తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినట్టు నిన్న శాసనసభలో స్పీకర్ ప్రకటించారు.

జమ్మూ-కాశ్మీర్ శాసనసభ రద్దు: పరిపాలనా బాధ్యత గవర్నర్ స్వీకారం

జమ్మూ, మార్చి 27—

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర పరిపాలన బాధ్యతలను నేటి రాత్రి గవర్నర్ స్వీకరించారు.

షేక్ అబ్దుల్లా మంత్రివర్గానికి తమ మద్దతును ఉపసంహరించుకొంటూ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ చేసిన నిర్ణయం ఫలితంగా షేక్ అబ్దుల్లా నాయకత్వాన వున్న మంత్రి మండలి రాజీనామా యివ్వడంతో గవర్నర్ శ్రీ ఎల్.కె.ఝా ఈ బర్యతీసుకొన్నారు.

రాష్ట్ర పరిపాలన బాధ్యతలను స్వీకరిస్తున్నట్టు చేసిన ప్రకటనపై గవర్నరు నేటి రాత్రి 8-30 గంటలకు సంతకం చేశారు.

అంతకుముందు ఆయన రాష్ట్ర శాసన సభను రద్దుచేశారు.

షేక్ అబ్దుల్లా నాయకత్వాన మంత్రి వర్గం రెండు సంవత్సరాల 42 రోజులు అధికారంలోవుంది. ఇంతకాలంగా లెజిస్లేచర్‌లో మెజారిటీగల కాంగ్రెస్‌పార్టీ ఈ మంత్రివర్గానికి మద్దతు నిచ్చింది.

తాత్కాలిక రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 27—జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర పరిపాలనా బాధ్యతలను గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా స్వీకరించడానికి తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి తమ ఆమోదాన్ని తెలియజేశారు.

రాష్ట్రపతి భవన్‌నుంచి వెలువడిన ప్రకటనలో, జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగంలోని 92వ సెక్షన్ క్రింద ఆరు నెలల కాలం రాష్ట్రంలో గవర్నర్ పరిపాలన విధించడానికి తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి నేటి రాత్రి తమ ఆమోదాన్ని తెలియజేశారు.

రాష్ట్రపతి భవన్‌నుంచి వెలువడిన ప్రకటనలో, జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగంలోని 92వ సెక్షన్ క్రింద ఆరు నెలల కాలం రాష్ట్రంలో గవర్నర్ పరిపాలన విధించడానికి తాత్కాలిక రాష్ట్రపతి ఆమోదించినట్టు తెలియజేశారు.

గవర్నర్ పరిపాలన విధించిన దృష్ట్యా గవర్నర్ కుసలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. బెనర్జి నేడు నియమితులైనారు.

గవర్నరు నేటి సాయంత్రం సుమారు 6-30 గంటలకు ఢిల్లీనుంచి రాష్ట్ర శీతాకాలపు రాజధానికి వచ్చిన కొద్దిసేపటికి రాష్ట్ర శాసనసభను రద్దుచేస్తూ ఉత్తర్వు జారీ చేశారు.

కాశ్మీర్‌లో ప్రథమ పర్యాయం గవర్నరు పరిపాలన

నేటి రాత్రి రాష్ట్ర పరిపాలనా బాధ్యతలను గవర్నరు శ్రీ ఎల్. కె. ఝా స్వీకరించడంతో జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగం లోని నిబంధనను, గవర్నరు పరిపాలనను విధించడానికి ఉపయోగించడం ఇదే మొదటి పర్యాయం.

"రాజ్యాంగ విరుద్ధం"

రాష్ట్ర శాసన సభను రద్దుచేయాలని గవర్నరు నిర్ణయించడం, "రాజ్యాంగ విరుద్ధం. ప్రజాస్వామ్య విరుద్ధం, అనీతికరమైనదని" కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ అభిప్రాయపడింది.

గవర్నర్ నిర్ణయంపట్ల నేషనల్ కాన్ఫరెన్స్, జనతాపార్టీలు హర్షం వెలిబుచ్చాయి.

రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ జరిపిన అత్యవసర సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో కొద్దిరోజులక్రితం ప్రధాన మంత్రి చేసిన ప్రకటనకు గవర్నరు నిర్ణయం విరుద్ధంగావుందని పేర్కొన్నారు.

ప్రజాస్వామిక హక్కుల రక్షణకు రాష్ట్ర రాజ్యాంగం ఉద్దేశించి నట్టిదని, యిక్కడ ప్రజాస్వామ్యాన్ని హత్యచేసినట్టు ఆ తీర్మానంలో తెలియచేశారు.

ఆ ప్రజాస్వామ్య విరుద్ధ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని తమపార్టీ సమీకరిస్తుందని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రణధీర్ సింగ్ సమావేశం అనంతరం విలేకరులకు తెలియచేశారు.

"ప్రజాస్వామిక తీర్పు"

పకాలంలో తీసుకొన్నచర్యఅని జనతాపార్టీ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నాడు. అందువల్ల రాష్ట్రంలో సుస్థిరత ఏర్పడుతుందన్నాడు.

గవర్నరు నిర్ణయం ప్రజాస్వామికతీర్పు అని, ప్రజల కోర్కెలకు అనుగుణంగా వుందని శ్రీనగర్‌లో విడుదలచేసిన ప్రకటనలో నేషనల్ కాన్ఫరెన్స్ తెలియజేసింది.

న్యాయ పంచాయతీల ఏర్పాటుకు త్వరలో చర్యలు: అసెంబ్లీలో మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— గ్రామాలలో న్యాయ పంచాయతీలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం త్వరలో చర్యలు గైకొంటుందని, శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ నేడు హామీ ఇచ్చారు.

శ్రీయుతులు ఎం. నాగిరెడ్డి, డి. శంకరయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, న్యాయపంచాయతీల పద్ధతిని ప్రవేశ పెట్టడానికి ఏమంత ఎక్కువ ధనం ఖర్చుకాదని తన మంత్రిత్వశాఖ అభిప్రాయపడిందని అన్నారు. కాని అందుకు ప్రభుత్వం సుమారు ఏడు కోట్ల రూపాయలు వెచ్చించవలసి వుంటుందనే అభిప్రాయం ఆర్థికశాఖ వెలిబుచ్చిందని. ఆ అంచనాతో తాను ఏకీభవించడం లేదని ఆయన వెల్లడించారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రభృతులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి శ్రీ లక్ష్మణదాస్ సమాధానం చెబుతూ న్యాయ పంచాయతీల పద్ధతి అమలులోవున్న ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు వెళ్ళి, అక్కడ అది ఎలా చేస్తున్న తీరును పరిశీలించే విముత్తం చిన్న సంఘం ఒక దాన్ని నియమించాలనే సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

న్యాయ పంచాయతీలను గురించి విశాఖపట్నంలో జరిగిన గోష్ఠి చేసిన సూచనలను పొందుపరచడానికి అవసరమయితే చట్టాన్ని సవరించడం జరుగుతుందని కూడా మంత్రి చెప్పారు

"బస్సులు సరిగ్గానే నడుస్తున్నాయి"

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు రవాణాశాఖమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య సమాధానం చెబుతూ, కర్నూలు -అల్మట్టి, అల్మట్టి - సంధ్యాల మధ్య నడిచే ఆర్. టి సి బస్సులు తరచు చెడిపోతున్నాయనే ఆరోపణను తిరస్కరించారు. పాత బస్సులను బదులు కొత్త వాటిని అంచల వారీగా ప్రవేశపెట్టే కార్యక్రమం గురించి రోడ్డు రవాణాసంస్థ చర్యలు గైకొంటున్నదని కూడా మంత్రి చెప్పారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రభృతులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి శ్రీ హనుమయ్య సమాధానం చెబుతూ దూరపు మార్గాలలో ఇప్పటికంటె మంచి బస్సులను ప్రవేశపెట్టాలనే సూచనను తాను పరిశీలిస్తానని అన్నారు.

శ్రీ పీటర్‌పాల్ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఒకే సారి, పాత బస్సులన్నింటికి బదులు కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నట్టు కూడా మంత్రి చెప్పారు.

శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ సి. వి. కె. రావు, శ్రీమతి కె. ఈశ్వరీబాయ్ కూడా అనుబంధ ప్రశ్నలు అడిగారు.

తెలుగువారు లేని కేంద్ర మంత్రివర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 27— ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడానికిదే ప్రథమం.

అయితే తెలుగువారు కాకపోయినా, తమిళనాడుకు చెందిన శ్రీ రామచంద్రన్, కేరళకు చెందిన శ్రీ రవీంద్రవర్మకు తెలుగు బాగా వచ్చునన్న దానికే ఆంధ్రప్రదేశ్ ఊరట చెందవచ్చు.

న్యూఢిల్లీ. మార్చి 27-విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా నేడు కొత్త విదేశాంగ శాఖ మంత్రి శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్‌ను ఆయన నివాస భవనంలో కలుసుకొని వివిధ విషయాలను గురించి సుమారు ఒక గంటసేపు చర్చలు జరిపారు.

పంజాబ్, హర్యానా, బీహార్‌లలో లోకసభ ఎన్నికల ఫలితాల సమీక్ష

చండీఘర్. మార్చి 27— ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పంజాబ్‌లోని 12 పార్లమెంటు నియోజక వర్గాలలోని 108 అసెంబ్లీ నియోజక వర్గాలలో అయిదింటిలో మాత్రమే కాంగ్రెసు ఆధిక్యత సంపాదించగలిగింది.

రాష్ట్రంలోని 12 లోకసభ నియోజక వర్గాలలో ఎన్నికల ఫలితాలను సమీక్షించినప్పుడు ఈ విషయం వెల్లడైంది. ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ స్వంత అసెంబ్లీ నియోజకవర్గమైన ఆనందపూరి సాహిబ్‌లో కూడా కాంగ్రెసు కంటే అకాలీదళ్ 324 ఓట్లు ఎక్కువ సంపాదించింది. ఎడుదా రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న వతేషర్ చురియన్ నియోజకవర్గంలో మాత్రమే కాంగ్రెసు మెజారిటీ సంపాదించ గలిగింది.

మొత్తం ఓట్లలో అకాలీ జనతాపార్టీ, మార్క్సిస్టు పార్టీలు కలసి 56.44 శాతం ఓట్లు సంపాదించుకోగా, కాంగ్రెసుకు 34.57 శాతం ఓట్లు మాత్రం వచ్చాయి. తాను పోటీ చేసిన ఎనిమిది లోకసభ నియోజకవర్గాలలో అకాలీదళ్ ఒక్కదానికే ఎక్కువ ఓట్లు (39.09 శాతం) వచ్చాయి. పన్నెండు లోకసభ నియోజక వర్గాలలో కాంగ్రెసుకు వచ్చిన మొత్తం ఓట్లుకంటే యిది ఎక్కువ.

రాష్ట్రంలోని పన్నెండు నియోజకవర్గాలలోను మూడు స్థానాలలో మాత్రమే జనతా పార్టీ పోటీచేసింది. 12.48 శాతం ఓట్లు సంపాదించుకొంది. అన్ని పార్టీల కంటే పదే అధ్వాన్న పరిస్థితి కమ్యూనిస్టు పార్టీది ఒక్క స్థానంలో పోటీచేసిన మార్క్సిస్టు పార్టీ 4.98 శాతం ఓట్లు తెచ్చుకొగా రెండు స్థానాలలో పోటీచేసిన కమ్యూనిస్టు పార్టీ 1.88 శాతంకంటే ఎక్కువ ఓట్లు తెచ్చుకోలేక పోయింది

అమృతసర్ లోకసభ నియోజకవర్గంలో మాత్రమే కాంగ్రెసు రెండు లక్షలపైగా ఓట్లు తెచ్చుకోగలిగింది. పన్నెండు నియోజకవర్గాలలోను అకాలీ, జనతా-మార్క్సిస్టు పార్టీలు కలసి రెండు లక్షలపైగా ఓట్లు సంపాదించాయి.

ఇది ఇలావుండగా, పంజాబ్‌లో పన్నెండు నియోజకవర్గాలలోను మొత్తం మీద పోలింగ్ శాతం 75.98 కారిత్యా అందనా చేశారు.

13వ నియోజకవర్గంలో తిరిగి పోలింగ్ జరపాలని ఉత్తర్వు యిచ్చారు.

బీహార్‌లో జనతా-ప్రజాస్వామ్య కాంగ్రెసుకు కలిపి 64.98 శాతం ఓట్లు

పాట్నా, మార్చి 27— బీహార్‌లో జనతా-ప్రజాస్వామ్య కాంగ్రెసులకు కలిపి మొత్తం చెల్లైన ఓట్లలో 64.98 శాతం ఓట్లు వచ్చినట్టు అధికార పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్రంలోని మొత్తం 54 స్థానాలలో జనతా, ప్రజాస్వామ్య కాంగ్రెసు 52 స్థానాలలో పోటీ చేశాయి. మొత్తం పోలైన 108.73.254 ఓట్లలో మొత్తంఓట్లలో(60.05 శాతం) 2.35 62 587 ఓట్లు సంపాదించి మొత్తం స్థానాలను గెలుచుకున్నాయి.

54 స్థానాలలో పోటీచేసిన కాంగ్రెసు అన్నిస్థానాలలో ఓడిపోయింది. 47 80 640 ఓట్లు (22.90 శాతం) మాత్రమే తెచ్చుకోగలిగింది. 1971 ఎన్నికలలో కాంగ్రెసుకు మొత్తం 59.67512 ఓట్లు (40.06 శాతం) ఓట్లు వచ్చాయి. 1971లో 99 నియోజక వర్గాలలో విజయం సాధించింది.

జనతా పార్టీ రెండు నియోజకవర్గాలలో సింగ్‌భూమ్ (షెడ్యూల్డ్ కులాలు), ధన్‌బాద్‌లలో ఇండిపెండెంట్ అభ్యర్థులను బలపరిచింది. ఆ యిద్దరూ ఎన్నికయ్యారు. ఆ యిద్దరికీకలిపి మొత్తం 3.31.784 ఓట్లు వచ్చాయి. ఈ యిద్దరితోసహా మొత్తం 210 మంది యిండిపెండెంట్లు ఈ ఎన్నికలలో పోటీచేశారు. 1971 ఎన్నికలలో 191 మంది పోటీ చేయగా ఒక్కడు మాత్రమే ఎన్నికయ్యాడు

కమ్యూనిస్టు పార్టీ పరిస్థితి కూడా అదే విధంగా వుంది. 1971లో అయిదు స్థానాలలో విజయం సాధించిన కమ్యూనిస్టుపార్టీ ఈ ఎన్నికలలో ఒక్కస్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. ఆ పార్టీకి పోలైన ఓట్ల శాతంకూడా 1971లో 9.84 నుంచి ఈ ఎన్నికలలో 5.63కు తగ్గిపోయింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రెండు నియోజకవర్గాలలో మాత్రమే పోటీచేసింది, ఒక్కస్థానంకూడా గెలుచుకోలేకపోయింది. ఈ పార్టీ కి 1971లో 1 72 439 ఓట్లు (0.76 శాతం) రాగా, యీ ఎన్నికలలో 42 042 (0 20 శాతం) ఓట్లు వచ్చాయి

హరియానాలో 73.28 శాతం ఓట్లు పోలు

చండీఘర్. మార్చి 27 — హరియానాలోని 10 లోకసభ నియోజకవర్గాలలో మొత్తం సగటున 73.28 శాతంఓట్లు పోలైనాయి అరాష్ట్రంలోని మొత్తం 10 స్థానాలను జనతా పార్టీ గెలుచుకొంది

ఆ రాష్ట్రంలో 1971లో 64.95 శాతం ఓట్లు పోలైనాయి.

రాష్ట్రంలో మొత్తం 57.64 601 మంది ఓటర్లు వుండగా, 42.24.405 మంది ఓటర్లు ఓటుచేశారు. మొత్తం 75 861 ఓట్లు చెల్లకుండా పోయాయి.

జనతాపార్టీకి 70.34 శాతం ఓట్లు రాగా. కాంగ్రెసుకు 17.95 శాతం ఓట్లు, ఇండిపెండెంట్లకు 6 32 శాతం,విశాలహరియానా పార్టీకి 4.64 శాతం, కమ్యూనిస్టుపార్టికి 0.60 శాతం ఓట్లు వచ్చాయి.

జనతా పార్టీ అభ్యర్థి శ్రీ బి. డి. శర్మ పోటీచేసిన కర్నాల్ నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థి 81.09 శాతం ఓట్లు తెచ్చుకున్నారు. ఆయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థితోసహా నలుగురు డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

ఇందిరాగాంధీతో సంజీవరెడ్డి భేటీ

న్యూఢిల్లీ, మార్చి 28— లోకసభ స్పీకరు శ్రీ ఎస్. సంజీవరెడ్డి నిన్న శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

జన్మదినోత్సవం

బాపట్ల, మార్చి 28— జిల్లెళ్ళమూడి అమ్మ 55 వ జన్మదినోత్సవం 31వ తేదీన గుంటూరు జిల్లా జిల్లెళ్ళమూడిలో పెద్ద ఎత్తున జరుగుతుంది.

కేంద్రం తాత్కాలిక బడ్జెట్

(1వ పేజీ తరువాయి)

లోటు బడ్జెట్ విధానాన్ని కొత్త ప్రభుత్వం వాటిలేదోపని శ్రీ పటేల్ సూచన ప్రాయంగా తెలియజేశారు.

దాని పరిధానం పునర్వ్యవస్థీకరణ జరిగి, అదనంగా పన్నులు అవసరాన్ని బాగా ఎరిగి వేయవలసి వస్తుందని చెప్పారు.

కొత్త ప్రభుత్వం రాబడులపెంపుదలకు, అదనంగా పన్నులు ప్రాధాన్యమిస్తున్న దృష్ట్యా, వ్యయ నియంత్రణను నాపించి దాని గుర్తింపు జరగాలనని బాగా ఆయన చెప్పారు

1976-77వ సంవత్సరపు బడ్జెట్ అంచనాల ప్రకారం 3.8 కోట్లు మాత్రమే లోటు వుండబడుతుందని బయలు అని 425 కోట్లు వరకు పెరిగినట్టు నమోదైన అంశాలను చెప్పుతున్నాయని ఆయన వివరించారు.

అంతేకాక, ప్రస్తుత సంవత్సరంలో సవరించిన బడ్జెట్ పరిశీలించారు కొత్త ప్రభుత్వం ఎవిధంగాను ఆధ్యాత్మ దక్షిణంగలదని ఆయన ఆక్షేపించింది

పన్నుల సంవత్సరం రెవిన్యూ వ్యయం 2 808 కోట్లుగా ఉండుతుందని. ఈ ఏడాదిలో అంచనాలు మొత్తం ప్రత్యేకించిన రెవిన్యూ 2.615 కోట్లు అని ఆయన తెలిపారు.

ఇప్పటి పన్నుల స్థాయి ప్రకారం పన్నెండవ సంవత్సరపు రాబడిలో 6.9 కోట్ల రూపాయల చేరడం పెరుగుదల వుండగలదని అంచనా వేస్తున్నట్లు, ప్రస్తుత సంవత్సరంలో ప్రజలనుండి వసూలు చేయడం ఖర్చుల వల్ల రాబడి 849 కోట్ల రూపాయల మేరకు వుండగా. వచ్చే ఏడాదిలో అది 890 కోట్ల రూపాయలకు పెరుగగలదని భావిస్తున్నట్టు ఆయన తెలియజేశారు

దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని శీఘ్రగతిని నిర్మూలించాలన్న లక్ష్యం దృష్ట్యా ఆర్థికాభివృద్ధి సాధించడానికి వీలుగా ఆర్థిక విధానాలను, ప్రాధాన్యక్రమాన్ని సవరించవలసిన అవసరం వున్నట్టు శ్రీ పటేల్ తెలియజేశారు.

13.92 కోట్ల లోటుతో తమిళనాడు బడ్జెట్

లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ. మార్చి 28 — లోకసభలో నేడు కొత్త ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం పటేల్ తమిళనాడు 1977-78 వ సంవత్సరపు బడ్జెట్‌ను ప్రతిపాదించారు

తమిళనాడు ప్రస్తుతం రాష్ట్రపతిపాలన కింద వున్న కారణంగా దాని బడ్జెటును లోకసభలో ప్రవేశపెట్టవలసి వచ్చింది

రాబోవు సంవత్సరం బడ్జెట్‌లో 13.92 కోట్ల మేరకు లోటు వుందని కొత్త పన్నులు వేయకుండానే దాన్ని ఇతర మార్గాల ద్వారా భర్తీ చేసుకొనడానికి ప్రయత్నించ గలరని శ్రీ పటేల్ తెలిపాడు.

లోటును భర్తీ చేయడానికి గల ఇతర మార్గాలలో వ్యయకర్తనం, కట్టుదిట్టంగా పన్నులు, ఇతర ఆదాయాలను పెంచడం, ప్రభుత్వరంగం సంస్థల ఆదాయాలలో మరింత వృద్ధి చూపడం అని ఆయన పేర్కొన్నారు.

1976-77 వ సంవత్సరం 2.98 కోట్ల లోటుతో ముగుస్తుందని దుర్భిక్ష నివారణ కార్యక్రమాలపై హెచ్చుగా ఖర్చుచేయడమే రెవిన్యూ ఖాతాలో లోటుకు ముఖ్యకారణమని ఆయన తెలిపాడు.

రెండు విమానాలు ఢీకొనగా 563 మంది దుర్మరణం

కాంతాక్రజ్ డి ఫెనెరిఫ్, కానరీ ఐలాండ్స్, మార్చి 28— నిన్న ఇక్కడ జరిగిన కనీవినీ ఎరుగనంతటి ఘోరమైన విమాన ప్రమాదంలో 643 మంది ప్రయాణంచేస్తున్న రెండు జంబో జెట్ విమానాలు ఢీకొని మందిపోగా ప్రయాణీకులలో చాలామంది దుర్మరణ

ఉగ్రవాద డిటెన్యూల విడుదలకై విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28— అంతరంగిక భద్రతాచట్టం భారతరక్షణ నియమాల కింద అరెస్టు అయిన ఉగ్రవాద వర్గాలకు చెందినవారినందరిని వెంటనే విడుదల చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ మొన్న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరింది.

అత్యయిక పరిస్థితి రద్దుచేయడంవల్ల విడుదలైన డిటెన్యూలను అరెస్టు చేయడం దురదృష్టకరమైన చర్య అన్న అభిప్రాయాన్ని ప్రకటనలో వ్యక్తం చేసింది. దమనకాండవల్ల ప్రజాస్వామ్యానికి హాని జరుగుతుందని గత అనుభవం నేర్పిన గుణపాఠాన్ని రాష్ట్రప్రభుత్వం తెలుసుకోలేకపోయిందని సి.పి.ఐ. రాష్ట్రశాఖ విమర్శించింది. నక్సలైట్ వర్గాలకు చెందిన వారందరు తమ లక్ష్య సాధనకు ప్రజాస్వామ్య పురోభివృద్ధికి నూతన దృక్పథంలో ఆలోచించుకోవాలని ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

కర్ణాటకలో బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు గ్రేడ్ అసిస్టెంట్స్ ఆఫీసర్లు అని కొత్త నామకరణం చేసినట్టు బెంగుళూరు వార్త

ఎగ్జిక్యూటివు ఇంజనీరు

రహదార్లు, భవనములు శాఖ

గుంటూరు-4

నోటిఫికేషను

No. A7/3129/76 Dt. 21-12-76

వేలము నోటీసు

ఇందు మూలముగా ఎల్లరకు తెలియజేయునదేమనగా పెదనందిపాడు గ్రామ సమీపమునున్న పల్లమడ వాగుమీద మందు వంతెన (రహదారులు, భవనముల శాఖ, గుంటూరు-వరుచూరు రహదారికి.మీ 30 4) దాటు వాహనములకు టోలు పన్ను వసూలు చేయు హక్కును (1-4-77నుండి 31-3-78) వరకు కాలమునకు బహిరంగముగా ది 7-4-77 వ తేదీన సాయంత్రము 3-00 గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు, భవనముల శాఖ). గుంటూరు వారిచే వారి కార్యాలయము (గుంటూరు కలక్టరుఆఫీసు ఆవరణలో గలదు)లో వేలము వేయబడును. దీనికి సంబంధించిన షరతులు వగైరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు భవనములు శాఖ) కార్యాలయములో పొందవచ్చును.

అకౌంటెంటు & మేనేజరు.

గుంటూరు 30-12-76

ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ సంస్థ ప్రగతి

శ్రీ అజిత్‌సింగ్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— ప్రభుత్వ రంగంలోని సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ ఈ సంవత్సరాంతానికి నాలుగు 24 వేల స్కూటర్లను ఉత్పత్తి చేసేస్థాయికి చేరుకొంటుంది.

సంస్థ రెండవ సాధారణ వార్షిక సమావేశం సందర్భంగా విచ్చేసిన విలేకరుల సమావేశంలో దాని అధ్యక్షుడు శ్రీ అజిత్ సింగ్ ఈ విషయం చెప్పారు.

ఆ సంస్థ ప్రస్తుతం నెలకు వెయ్యి స్కూటర్లను తయారు చేస్తున్నది. ముడి సరకుల ధరలు పెరిగినందువల్ల, పరవతి సౌకర్యాలపై ఆంక్షలు విధించినందువల్ల సంస్థకు కొంత నష్టం వచ్చినట్టు శ్రీ అజిత్ సింగ్ చెప్పారు. లక్నోలోని స్కూటర్ల కర్మాగారం తర్వాత మన రాష్ట్రంలోని, ప్రభుత్వ రంగంలోని స్కూటర్లకర్మాగారం దేశంలోనెల్లా పెద్దదని ఆయన అన్నారు.

ఇక్కడ తయారుచేస్తున్న స్కూటర్లను 'అల్విన్ మెటల్ వర్క్సు'లో అనుబంధం చేసిన దృష్ట్యా ఇకపోయిట ఈ స్కూటర్ల పేరును "అల్విన్" అనే మాటను చేర్చడం జరుగుతుందని శ్రీ సింగ్ పేర్కొన్నాడు.

అమ్మకం తర్వాత సర్వీస్ సౌకర్యాలను విస్తృతపరచేందుకు దేశవ్యాప్తంగావున్న డీలర్లకు ఆ కర్మాగారంలో శిక్షణ ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. 'అల్విన్ మెటల్ వర్క్సు' అనుభవంతో స్కూటర్ల మార్కెటింగ్ వ్యవహారాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ సింగ్ తెలియజేశారు. స్కూటర్ల నాణ్యత విషయంలో ఎటువంటి లోపంలేకుండా ఉండేందుకు తగిన శ్రద్ధ గైకొంటున్నట్టు ఆయన చెప్పారు.

స్కూటర్ ఇంజన్లను తన్న మిగిలిన అన్ని విడిభాగాలను ఆ కర్మాగారంలో తయారుచేస్తున్నట్టు శ్రీ సింగ్ చెప్పారు.

ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AJ)
P.o. Katrisarai (GAYA)



కీర్తిశేషులు పద్మభూషణ్ అలీ అహ్మద్ స్మారక తపాలా బిళ్ళను జాతీయ రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి ఈనెల 22న విడుదల చేసినప్పటి చిత్రం. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్.ఎం. అగర్వాలను కూడా చిత్రంలో చూడవచ్చు

ప్రభుత్వ రంగం సంస్థలలో అధికంగా వస్తూత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 28 — పారిశ్రామికాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్ని కలసి 1977 ఫిబ్రవరిలో 11.10.70 000 రూపాయల విలువగల వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా ఇంతకు పూర్వం సాధించిన రికార్డులన్నింటిని అధిగమించాయి.

1976 ఫిబ్రవరిలో అవి తయారు చేసిన వస్తువుల రంగే ఇది 20 శాతం అధికం.

ప్రభుత్వరంగంలోని సంస్థలు 1976 ఏప్రిల్ నుంచి 1977 ఫిబ్రవరి వరకు 110.00 10,000 రూపాయల విలువగల వస్తువులను ఉత్పత్తి చేశాయి. అనగా కడచిన సంవత్సరం ఇదే కాలంలో ఉత్పత్తి అయిన వస్తువుల విలువకంటే ఇది 29 శాతం అధికమని నిన్న ఇక్కడ వెలువడిన అధికార పత్రికా ప్రకటనలో వున్నది.

ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 122 కోట్ల రూపాయల విలువగల వస్తువులను ఉత్పత్తి చేయాలని నిర్ణయించిన సాలుసరి లక్ష్యంలో నిర్ణయించడం జరిగింది. మొదటి 11 నెలలలోనే 110 00 10,000 రూపాయల విలువగల వస్తువులు ఉత్పత్తి అయిన దృష్ట్యా ఆ లక్ష్యాన్ని సాధించడం సులభమేనని అనుకొంటున్నారు.

హిందుస్తాన్ ఫోటో ఫిల్మ్స్, హిందుస్తాన్ కేబుల్, నెసామిల్స్ వంటి అయిదు సంస్థలలో జరిగిన ఉత్పత్తి ఈ అధికోత్పత్తికి ప్రధాన కారణం.

శ్రీమతి అంబికాసోనీకి రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28 — అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అంబికాసోనీ తమ రాజీనామాను ఉపసంహరించుకోవాలని 18 మంది రాష్ట్ర యువజన కాంగ్రెసు నాయకులుమన్న ఒకసంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో యువజన ఉద్యమాన్ని పటిష్టం చేయవలసిన అవసరమెంతైనా వున్నదని తెలియజేశారు. కాంగ్రెసు పార్టీని పటిష్టం చేసేందుకు శ్రీమతి ఇందిరా గాంధీకి తమ హృదయపూర్వక అండ దండలున్నాయని ప్రకటనలో తెలిపారు.

అఖిలభారత యువజన కాంగ్రెస్ వలంటీర్ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీమతి సోనీ తన రాజీనామాను ఉపసంహరించుకునేట్టు చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన చేసిన వారిలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఎ. ఖాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాజేంద్ర ప్రసాద్, నిర్వాహక కార్యదర్శి శ్రీ సత్యనారాయణ యాదవ మరి 15 మంది యువజన కాంగ్రెస్ నాయకులు వున్నారు.

లోకసభ ఎన్నికలలో మంత్రుల కృషిపై విమర్శ

కౌన్సిల్‌లో బడ్జెట్ చర్చ సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— శాసన మండలిలో బడ్జెట్ చర్చను శ్రీ ఎల్.ఎస్. రాజు ప్రారంభిస్తూ లోకసభ ఎన్నికలలో మంత్రులు అధికారం దుర్వినియోగపరచిన ఉదంతాలను, దౌర్జన్యాలను సోదాహరణంగా పేర్కొన్నారు.

ఆంధ్రలో కాంగ్రెసు గెలవు అర్థిక ప్రలోభాలు. దౌర్జన్యాలని అని ఆయన ఆరోపించారు.

మూలు గరిష్ట పరిమితిచట్టం 1973 నుంచి అమలుజరుపుతున్నట్టు చెబుతున్నా, వాస్తవంగా వున్నవాడికి బోతుందని, లేనివాడికి వస్తుందన్న భావమే మిగిలిపోయిందని శ్రీ రాజు అన్నారు. 22 లక్షల ఎకరాల బంజరుభూములను పంచామనడం వంచన అని ఆరోపించారు. హరిజనులకు ముందు పొలాలు ఇస్తున్నామని, తరువాత ఇళ్ళు ఇస్తున్నామని ఇప్పుడు ఇళ్ళస్థలాలు ఇస్తామని అంటున్నారు. గిరిజన కార్పొరేషన్ గిరిజనులను దోపిడీచేసే సంస్థగా పరిణమించిందన్నారు.

న్యాయస్థానాలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఆయన విశదంగా విమర్శించారు

శ్రీ ఎ.వి. నారాయణరెడ్డి హుంకరిస్తూ, హైదరాబాద్‌లో నెలకొల్పుతున్న పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం వుండాలని, ప్రస్తుతం చాలమంది ఉత్తరాదివారే వీటిలో వుంటున్నారన్నారు. చర్చ సోమవారానికి వాయిదాపడింది.

కొలుత ఆర్థిక మంత్రి శ్రీ వి. రంగారెడ్డి ప్రవేశపెట్టిన అప్రోప్రియేషన్ బిల్లుపై శ్రీ జె. యజ్ఞనారాయణ (జనతా పార్టీ) మాట్లాడుతూ వైద్య శాఖలో జరుగవలసిన మార్పుల గురించి కొన్ని సూచనలుచేశారు. విజయవాడ-గుంటూరులలో ఉర్మటోలజీ యూనిట్లు నెలకొల్పాలని ఉస్మానియా ఆస్పత్రిలోని సిబ్బందిని పెంచి మందులను పుష్కలంగా సప్లైచేయాలని శ్రీ యజ్ఞనారాయణ కోరారు. ప్రజారోగ్యశాఖలో నియమించిన 16 వందల మంది ఉపాధ్యాయులను ప్రజాశ్రేయోరంగా మార్చితే వారికి సక్రమంగా జీతాలు అందుతాయన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య (కాం) మాట్లాడుతూ బడ్జెట్‌లో అమోదించిన మొత్తాలను సరాలంతో ఖర్చుపెట్టాలన్నారు.

డిగ్రీ కోర్సులలో విధిగా 2 సంవత్సరాలు ఇంగ్లీష్ బోధన

నేషనల్ వర్క్‌షాప్ సూచన

హైదరాబాద్, మార్చి 28— బి. ఎ., బి. కామ్. బి. ఎస్‌సి. విద్యార్థులకు రనీసం రెండు సంవత్సరాలు విధిగా ఇంగ్లీషు బోధించవలసిన అవశ్యకతను "ఇంగ్లీషులో బోధనాంశాల సంస్కరణ" గురించిఇక్కడ జరిగిన నేషనల్ వర్క్‌షాప్ ఉద్ఘాటించింది. విశ్వవిద్యాలయాల ధన సహాయ సంఘం (యు. జి. సి.) ఆ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసింది.

పిదిగా ఇంగ్లీష్ బోధించే కోర్సులో ఎన్ని కొత్త మాటలను నేర్చుకొన్నదీ పరీక్షించే యూనిట్, సూచనల ప్రకారం వ్యాసాలు వ్రాయించే విధానం, భావాలను చక్కగా తెలియజేసే నైపుణ్యాన్ని అంచనా వేసే విధానం వగైరాలు వర్క్‌షాప్ పేర్కొన్నది.

మూడు రోజులు జరిగిన ఆ వర్క్‌షాప్ మొన్న పూర్తి అయింది. ఇక్కడి కేంద్ర ఇంగ్లీష్, విదేశీ భాషల సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేశ్ మోహన్ వర్క్‌షాప్ విశేషాలను పత్రికల వారికి చెబుతూ, దేశంలో ఇంగ్లీష్ భాషా బోధనను పటిష్టం చేయవలసిన అవశ్యకతను ఉద్ఘాటించారు. ఇంతకుముందు కురుక్షేత్ర, మైసూరు, బొంబాయి, లక్నో, షిల్లాంగ్‌లలో జాతీయ వర్క్‌షాపులు జరిగాయని ఆయన చెప్పారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, విద్యారంగంలోను పరిపాలనలోను ఇంగ్లీషు లింక్ భాషగా ఇప్పటికీ కొనసాగుతున్నదని అన్నారు. ఇంగ్లీషుకాకుండా ఆరోజువారీజీవితానికి అవసరమవుతున్న అధునిక విజ్ఞానాన్ని తెలుసుకొనడానికి ఉపయోగపడే భాష ఇంగ్లీష్ అని ఆయన చెప్పారు. బ్రిటిష్ వారి హయాంలో కళాశాల స్థాయిలో ఇంగ్లీష్ కోర్సులు దేశంలో ప్రజాస్వామ్యం గురించిన అవగాహన, జాతీయ అవగాహన పెంపొందడానికి పెక్కురీతుల సహాయపడినాయని. ఉద్యోగావకాశాలను లభింపజేసే భాషగా ఇంగ్లీషు ఇప్పటికీ ఉపయోగపడుతున్నదని. వాణిజ్యం, పరిశ్రమలవంటి వాటిలో ఇప్పటికీ ఇంగ్లీషు వాడుకలో వున్నదని ఆయన వివరించారు.

కోర్టు భవనాల నిర్మాణానికి 30 లక్షలు

శాసనసభలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— న్యాయస్థానాలకు భవనాలు, న్యాయ శాఖాధికారుల నివాస గృహాల నిర్మాణానికి 1976-76 బడ్జెట్‌లో ప్రత్యేకంగా ముప్పది లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో న్యాయ శాఖ మంత్రి శ్రీ అవిపోషా సిన్హ చెప్పారు.

శ్రీ పి. ఎల్. ఎన్. రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఆ మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించలేదని, వివిధ జిల్లాలు, తాలూకాల అవసరాలవంటి అంశాలపై దృష్టిలో పెట్టుకొని జడ్జీల సంఘం ఒకటి ప్రాధాన్యతలను నిర్ణయిస్తుందని అన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీలు

ఇజ్రాయెల్, స్విట్జర్లాండులపై ఇండియా విజయం

బర్మింగ్‌హామ్, మార్చి 28— ఇక్కడ జరుగుతున్న 64వ ప్రపంచ టేబుల్‌టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో విన్న రెండవ రోజున పురుషుల 2-ఎ గ్రూపులో స్విట్జర్లాండుపై 5-1 స్కోరుతో, ఇజ్రాయెల్‌పై 5-3 స్కోరుతో ఇండియా గెలుపొందింది.

మహిళల విభాగంలో కూడా గ్రీస్, ఆస్ట్రేలియాలపై 3-1 స్కోరుతో ఇండియా విజయం సాధించింది.

అఖిలభారత వాలీబాల్ పోటీలు

కోడికోడు, మార్చి 28— ఇక్కడ జరుగుతున్న మూడవ అఖిల భారత వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలలో ఎ. ఎస్.సి బెంగుళూరు జట్టు కోడికోడ్ జిల్లా పోలీసు జట్టును 15-2, 17-15, 15-8 స్కోరుతో ఓడించి, ఫైనల్స్‌కు చేరుకుంది.

మహిళల పోటీలో కారికట్ సిక్సర్స్‌ను 13-4, 15-4 స్కోరుతో ఓడించి కేరళ రాష్ట్ర రోర్డు రవాణా సంస్థ జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది.

విండ్‌వర్డ్ ఐలండ్స్ జట్టుచే నాలుగు వికెట్ల నష్టానికి 64 పరుగులు

రోసో, డొమినికా, మార్చి 28— విండ్‌వర్డ్ ఐలండ్స్, పాకిస్తాన్ జట్టుమధ్య ఇక్కడ విండ్సర్ పార్కులో జరుగుతున్న నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి విండ్‌వర్డ్ ఐలండ్స్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసింది.

పాకిస్తాన్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 167 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 163 పరుగులు చేసింది. విండ్‌వర్డ్ ఐలండ్స్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 129 పరుగులు చేసింది.

ఫుట్‌బాల్ పోటీలు

త్రిచూర్, మార్చి 28— దాకోలా గోల్డ్ ట్రోఫీ కోసం ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలలో త్రివేంద్రంకు చెందిన టిటేనియం రిక్రియేషన్ క్లబ్, బెంగుళూరుకు చెందిన మస్లిం హీరోస్‌పై 1-0 స్కోరుతో విజయం సాధించి రెండవ రౌండ్‌లోకి చేరుకుంది.

టెన్నిస్ పోటీలలో చిరదీప్ విజయం

కలకత్తా, మార్చి 28-వర్షిమ బెంగాల్ రాష్ట్ర లాన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పురుషుల సింగిల్సు పోటీలో గౌరవ్ మిశ్రాపై 6-2, 6-3 స్కోరుతో గెలుపొందిన చిరదీప్ ముఖర్జీ క్వార్టర్ ఫైనల్ పురుషుల సింగిల్స్ క్రాసును స్వాధీనంచేసుకున్నారు.

రాజధానిలో తీతల పానీయం విక్రయ కేంద్రాలు

పాడి పరిశ్రమ సంస్థ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— పాల ఉత్పత్తులను అమ్మే తమ సంస్థ వంద కేంద్రాలను వచ్చేనెల రెండవవారం లోగా జంటనగరాలలో ప్రారంభించాలని రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఐస్‌క్రీం, మజ్జిగ, మంచి వాసన వచ్చే పాలంటి శీతలపానీయాలు అమ్మకాన్ని అధికం చేసేందుకు జంటనగరాలలో ఎక్కడ ప్రాంతాలలో విక్రయ కేంద్రాలను రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ప్రారంభించింది. అటువంటి కేంద్రాలు రాజధానిలో ప్రస్తుతం 30 వున్నాయి.

వేసవిలో చల్లటి పానీయాల అమ్మకాన్ని 20 లక్షల రూపాయలకు పెంచేందుకు ఆ సంస్థ కృషి చేస్తున్నది. రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ప్రస్తుతం 887 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నది. 1977-78 లో 1037 లక్షల లీటర్ల పాలను సేకరించే కృషి జరుగుతున్నది.

పరీక్షలలో పర్యవేక్షకుల నియామకం పద్ధతి పట

జూనియర్ లెక్చరర్లఆక్షేపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28—ఒక కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను దూరంగావున్న మరొక కళాశాలలో పరీక్షల సమయంలో పర్యవేక్షకులుగా నియమిస్తున్నందుకు విద్యాశాఖాధికారులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం తన తీవ్ర ఆక్షేపణను తెలియజేసింది.

ఒక కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లను ఆ కళాశాలలోనే పరీక్షల సమయంలో పర్యవేక్షకులుగా నియమించే పద్ధతి పూర్వం అమలులో వుండేదని ఈ కొత్త పద్ధతివల్ల రవాణా చిక్కులు, డబ్బు ఖర్చువంటి సమస్యలు ఉత్పన్నమయాయని సంఘం పేర్కొన్నది.

ఇంటర్మీడియెట్ విద్యతో సంబంధం లేనట్టి పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఇంటర్మీడియెట్ పరీక్షలకు విద్యాశాఖ అధికారులుగా నియమిస్తున్నందుకు కూడా మరొక విజ్ఞప్తిలో ఆ సంఘం తన ఆక్షేపణను తెలియజేసింది. ఇంటర్మీడియెట్ పరీక్షలు ఉన్నత విద్యాశాఖ రైజర్ వర్యవేక్షణలోని అంశమని కూడా విజ్ఞప్తిలో వారు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మేజర్ ప్రాజెక్టు డిపార్ట్‌మెంట్

శ్రీశైలం ప్రాజెక్టు డిజైన్సు అండ్ ఇన్వెస్టిగేషన్ సర్కిల్

టెండరు నోటీసు నెం. 1SE/76-77

1. దీ దిగువున ఉపహరించిన పనులకుగాను, సీలువేసిన కెండర్లు, ఫారములో, శ్రీశైలం ప్రాజెక్టు, డిజైన్సు & ఇన్వెస్టిగేషన్ సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 1-6-1977 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున సదరు కెండర్లు సాయంత్రం 4 గంటల 30 నిమిషములకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి కార్యాలయమునందు తెరువబడును.

పథక నెం.	పని పేరు	బయానా డబ్బు	కెండరుఫారములు అరేడు	కాంట్రాక్టు కాలపరిమితి	కంట్రాక్టు ఫారము
1.	అలంపూరు పట్టణము భద్రపరచుటకు గాను 0-2-420 నుండి 0-6-447 వరకు రాతి కట్టడమునునిర్మించుట	1,10,000 రూపాయలు	104/- రూపాయలు	22 నెలలు	యల్. యస్.

2. కెండరు ఫారముల అరేడు ఒక పర్యాయము చెల్లించిన పిదప ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
3. కెండరు ఫారముల కొరకు దరఖాస్తులు, సూపరింటెండింగు ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు, డిజైన్సు అండ్ ఇన్వెస్టిగేషన్ సర్కిల్ వారిపేర శ్రీశైలం డాం పోస్టు ఆఫీసు, మహబూబ్‌నగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపుకొనవలయును. కెండరు ఫారముల అరేడు శ్రీశైలం ప్రాజెక్టులో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో "సి అండ్ ఆకౌంట్సు ఆఫీసరు శ్రీశైలం ప్రాజెక్టువారి ఖాతాకు డ్రాప్టు చెల్లించి, సదరు డ్రాప్టును దరఖాస్తులో పంపుకొనవలయును,
4. కెండరు ఫారములకు దరఖాస్తులు ది. 5-5-1977 వ తేదీలోగా పంపుకొనవలయును.
5. కెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో ది. 10-5-77 నుండి దొరకును. కోరిన యెడల పోస్టులో పంపించబడును. పోస్టులో పంపగోరు వారు 6/- రూపాయల తపాలాబిళ్ళలు పోస్టుఖర్చు నిమిత్తం పంపవలయును.
1. పైన ఉపహరించిన పనికిగాను I తరగతి కంట్రాక్టర్లుగా రిజిష్టరు అయినవారు రిజిస్ట్రేషను అర్హరు జతపరచి దరఖాస్తులు పెట్టుకొనవలయును.

షరా (I) శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు వారివద్ద రు. 60,000/-లు నిలకడ దరావత్తు కలిగియుండిన సదరు దాండు పూర్తిచేసిన కంట్రాక్టర్లు పై దరావత్తు క్రింద రు. 73,000/-లు చెల్లించుటకు అనుమతి ఇవ్వడమైనది.

(II) సక్రమముగా లేని పనిపలన ప్రభుత్వమునకు ఏ విధమైన నష్టము వాటిల్లకుండునటుల ఈ పని ఇవ్వబడిన కెండరరు శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరువారివద్ద నిలకడ దరావత్తు లేనియెడల రు. 73,000/-లు డ్యాంకు గ్యారంటీ ఇవ్వవలసియున్నది.

(సం) ఎం. రహమతుల్లాఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
డిజైన్సు అండ్ ఇన్వెస్టిగేషన్ సర్కిల్,
శ్రీశైలం ప్రాజెక్టు.

శ్రీశైలం డాం పోస్టుపోస్టు
ది. 21-3-1977

ఆంధ్రా యూనివర్శిటీ

నోటిఫికేషన్

రెండవ సంవత్సరాంతమున బి. ఎ., బి. ఎస్. సి & బి. కాం. (న్యూ స్కీము) డిగ్రీ పరీక్ష తప్పిన అభ్యర్థులు తాము మొదటి పేపరు ఎప్పుడు వ్రాయవలయునో వివరాలకోసం అడుగుతూ వ్రాస్తున్న అభ్యర్థనలు అందుతున్నాయి. వారి సమాచారం కోసం దిగువ పద్ధతి గమనించవలెను.

బి. ఎ. & బి. ఎస్‌సి. డిగ్రీ పరీక్ష (న్యూస్కీము) క్రిందరెండవ సంవత్సరాంతమున వాట్టలు II & III పబ్జక్టులలో తప్పిన అభ్యర్థులు 9-4-1977 తేదీన మొదటి సంవత్సరం అభ్యర్థులకు జరుగు పరీక్షలలోపాటు మొదటిపేపరు వ్రాయవలయును.

ఎకనామిక్స్, అక్కౌంటెన్సీ పేపరు-I కమర్షియల్ జాగ్రఫీలో తప్పిన బి కాం.(కొత్తస్కీము) అభ్యర్థులు పై పబ్జక్టులలో పరీక్ష 9-4-1977 తేదీన మొదటి సంవత్సరం అభ్యర్థులకు ప్రారంభమయ్యే పరీక్షలలోపాటు వ్రాయవలయును.

(పై అర్హతు)

యూనివర్శిటీ ఆఫీసు.
వాల్తేరు.
22-3-1977

సి. హెచ్. శ్రీరామమూర్తి.
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — అటవీ శాఖ

వేలం ప్రకటన

ఆర్. పి. నెం. 55/77 E 2 తేదీ 17-3-1977

అటవీ శాఖ వారు సేకరించిన నానాకాతి కలప, వంట చెరకు మరియు వెదుర్లు శ్రీ మండల అరణ్యాధికారిచేగాని లేక వారు నిర్ణయించిన వారిచేగాని ఈ క్రింద కనవరచిన తారీఖుల యందు ఆయా డిపోలలో ఉదయం 11.00 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును.

వేలము పాడగోరువారు ఈ క్రింద కనవరచిన డిపోలలో కలపను వంట చెరకును మరియు వెదుర్లను చూడవచ్చును. పూర్తి వివరములను శ్రీ నంద్యాల మండల అరణ్యాధికారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షెడ్యూలు

గాజులపల్లె R.S. మరియు మెట్ట కలప మరియు వంట చెరకు	వర్షపు కలప మరియు వంటచెరకు	రుద్రవరం వంట చెరకు	ఆహోబిలము కలప మరియు వంట చెరకు	వెదుర్లు
30-3-1977	—	26-3-77	31-3-77	31-3-77
4-4-1977	5-4-77	6-4-77	7-4-77	7-4-77
19-4-1977	20-4-77	22-4-77	23-4-77	23-4-77

గమనిక : పైన కనవరచిన తేదీలు ప్రభుత్వపు సెలవులుగా పరిగణించిన యెడల నిర్ణయించిన తేదీకి తర్వాత రోజున వేలము జరుపబడును.

(సం) పృథ్వీసింగ్,
మండల అరణ్యాధికారి,
నంద్యాల.

నంద్యాల.
తేదీ 17-3-1977

334/Advt/197 /25-3-77

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇరిగేషన్ (పవర్ డిపార్టుమెంటు)

కృష్ణా, గోదావరి డెల్టా డ్రెయినేజ్ స్కీము

Lr No. D5/D2/F. 16(F)/1349. M. Dt. 22-3-77

టెండరు నోటీసు నెం. 55/76-77

దిగువ తెలియపర్చబడిన పనికొరకు సీలువేసిన టెండర్లు రిజిష్టర్డు రంగ్రాష్టర్లు క్లాస్ I&II వారినుండి 28-4-1977 నేడీ సా॥ గం 3.00ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంట్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారిచే కోరబడుతున్నవి. టెండర్లు తెరిచి అదేరోజు సా॥ గం 4.00 లకు అక్కడికి హాజరుకాగోరు టెండరుదార్లు లేదా వారి అధికారయుత ప్రతినిధులు సమక్షములో తెరువబడును.

క్రమ సంఖ్య	పథకపు పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ చలాను లేక బ్యాంకు గ్యారంటీ రూపంలో	ఎర్నెస్టుమనీ డిపాజిట్ బ్యాంకు గ్యారంటీ రూపంలో	టెండరు ఫారము అరేడు	పనిని పూర్తిచేయవలసిన కాలపరిమితి (దినములు ఇవ్వబడినది)
1.	పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి తాలూకాలోని నాగిరెడ్డి గూడెం సమీపమున తమ్మిలేరు రిజర్వాయరు స్కీము నకు పనుకు: లింక్ ఛానల్ మరియు పైలాట్ ఛానల్ కి.మీ. 0.00 నుండి 1.10 కి.మీ.వరకు ఎక్స్‌కావేషన్	12,000/- రు.	8,000/- రు.	75 రు.	8 నెలలు రు. పై. 41-70

1. టెండర్లు సీలువేసిన కవరులోపెట్టి కవరుపై టెండరుదారుని పేరు మరియు పని యొక్క పేరు వ్రాసి, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేర పంపాలి.
2. టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 19-4-77
3. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కమ్మిలేరు రిజర్వాయరు డివిజన్ (న్యూ), ఏలూరు, పశ్చిమగోదావరి వారిపేర "88.2 P. W. Remittances - P.W. III Other remittances" హెడ్ క్రింద ట్రెజరీలో చెల్లించి, అందుబాటులో పొందిన చలానా, టెండరు షెడ్యూళ్ళకొరకు పెట్టుకొనే దరఖాస్తుకు జతపర్చాలి. కంట్రాక్టరు రిజిస్టరు అయినట్లు చూపు ధృవపత్రము, టెండరు షెడ్యూళ్ళకొరకు పెట్టుకొనే దరఖాస్తుతో జతపర్చాలి.
4. టెండరు షెడ్యూళ్ళు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్

వచ్చే విద్యా సంవత్సరం నుంచి కడపలో పి. జి. కోర్సు ప్రారంభం

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, మార్చి 28— ఇటీవల ఇక్కడ గవర్నమెంటు కాలేజిలోని ఎన్. ఎస్. ఎస్. యూనిట్ వార్షికోత్సవాలలో కడప జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాకు పి. జి. సెంటర్ మంజూరు అయిందని, వచ్చే విద్యాసంవత్సరంలో ఇక్కడ పి. జి. కోర్సు ప్రారంభ మవుతుందని. అందుకు 41 లక్షల రూపాయల మొత్తం మంజూరు అయిందని అన్నారు.

పి.జి. కోర్సులు ప్రారంభించేందుకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నియమించిన పరిశీలక బృందం సభ్యులు త్వరలో కడపకు వస్తారని, వారు తమ నివేదికను అందచేసిన వెంటనే ఇక్కడి ప్రభుత్వ కళాశాలలో పి.జి కోర్సుల ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

విద్యార్థులు అందరు ఎన్.ఎస్.ఎస్.లో గాని లేక ఎన్. సి. సి. లో గాని తప్పని సరిగా చేరడం అవసరమని కలెక్టర్ శ్రీ సంజీవరెడ్డి పేర్కొంటూ, దానివల్ల విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందడానికి, వారు ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంచుకొనడానికి వీలుకలుగుతుందని అన్నారు.

సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్ వెంకట్రావు అధ్యక్షత వహించారు సభలో శ్రీ సుబ్బన్న కూడా మాట్లాడారు.

తొలుత ఎన్.ఎస్.ఎస్. చీఫ్ లీడర్ శ్రీ కె విశ్వనాథరెడ్డి పలికులకుస్వాగతంచెప్పారు.

హిందూపురంలో జనతాపార్టీ సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, మార్చి 28— జనతా పార్టీ విజయం దృష్ట్యా అనంతపురం జిల్లా హిందూపురం బస్టాండు ఆవరణంలో ఇటీవల బహిరంగసభను ఏర్పాటు చేశారు. సభకు పార్టి పట్టణ శాఖ ప్రెసిడెంటు శ్రీ కె. వి. శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ కె. అంజనరెడ్డి కొడిగెనహళ్ళిసమితి మాజీఅధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణరెడ్డి, డాక్టరు టి. వి. బసవరాజ్, శ్రీ వి ఎస్. ఇబ్రహీం,సర్వశ్రీ ఎస్. మృత్యుంజయరాజు, ఎం. కె. శ్రీధర్, తంబి,వెంకటరత్నం, ఎం.రామచంద్రరావు ప్రభృతులు జనతా పార్టీ ఆశయాలను వివరించారు.

సభకు ముందు పురవీధులలో ఊరేగింపు జరిగింది. విద్యార్థుల బ్యాండు బృందం ఊరేగింపు ముందు బాగాన నడిచారు.

ఆదోనిలో జనతాపార్టీ ఊరేగింపు, సభ

ఆదోని, మార్చి 28 — ఇటీవల కర్నూలుజిల్లా ఆదోనిలో పురవీధులలో జనతాపార్టీ విజయోత్సవ ఊరేగింపు జరిగినది.

మునిసిపల్ మైదానంలో సభ జరిగినది. సభకు స్థానిక న్యాయవాది శ్రీ దేశాయ్ అధ్యక్షత వహించారు. సర్వశ్రీ రామలింగారెడ్డి, మారేగౌడ్, బి. వి. ఆర్. రెడ్డి, నీలకంఠప్ప, ఎం. కె. పై, రామమూర్తి, మహమ్మద్ యూసఫ్, ఓడిపోయిన అభ్యర్థి శ్రీ సోమప్ప మొదలగువారు పాల్గొన్నారు.

ఆదోని శ్రీ వెంకటరమణ దేవాలయంలో జనతా విందుభోజనం జరిగింగి ప్రతిపక్షక్తి రెండు రూపాయలు చెల్లించి, సామూహిక భోజనం చేశారు.

కణుదేవకుంట్ల గ్రామంలో జనతాపార్టీ విజయాన్ని పురస్కరించుకొని, శ్రీ బి వి. ఆర్. రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. అంతకుముందు భజనసంబరాలుస్తూ ఊరేగింపు జరిపారు.

కుప్పంలో జనతాపార్టీ ఊరేగింపు

కుప్పం, మార్చి 28—జనతా పార్టీ ఆధ్వర్యాన కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన సందర్భాన్ని పురస్కరించుకొని చిత్తూరు జిల్లా కుప్పంలో జనతాపార్టీ ఆధ్వర్యాన మొన్న ఊరేగింపు జరిగినది.

శ్రీయుతులు ఎం. వెంకటాచలం. ఎల్. మారప్ప నాయుడు, బి. దొరస్వామి నాయుడు, ఎస్.-నాగరాజు, బి. ఎం రామకృష్ణప్పనాయుడు, ఎం. వెంకటస్వామి నాయుడు, జి సుందరప్ప, గోవిందప్ప, జి మునశీదర్, పి. ఆర్. నారాయణ, అనేకమంది సంఘాలి సర్పంచ్‌లు, విద్యార్థులు ఇందుకు సారథ్యం వహించారు.

ఆలూరు తాలూకాలో రోడ్డు మరమ్మతుకు ధనం కేటాయించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 28 — కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలోని చింతకుంట-చిప్పగిరి రోడ్డు మరమ్మతుకు నాలుగులక్షల రూపాయలు కేటాయించవలసినదిగా కోరుతూ ముఖ్యమంత్రికి శాసనసభ్యులు శ్రీ పి. రాజారత్నం పన్న వినతిపత్రం సమర్పించారు. ఆ రోడ్డును బాగుచేయిస్తే, కొక్కింటేడు, యేరూరు, దేగలహళ్లు, కిడరహళ్లు, శిరిగాపురం, జంటనహళ్లు, గుమ్మనూరు చాకిబండ గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటుచేసే వీలుంటుందని వినతి పత్రంలో ఆయన వివరించారు.

నగరి

చిత్తూరు జిల్లా ఏకాంబరకుప్పం ఉన్నత పాఠశాల ఎస్ ఎస్ సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శ్రీ ఎస్ ఎం టి పొన్నుస్వామి మొదలియార్ అధ్యక్షతన మొన్న జరిగింది. నగరిలోని ప్రభుత్వం జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి వి. అశ్వత్థనారాయణ శాస్త్రి శ్రీ ముద్దుకృష్ణన్ మాట్లాడారు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె యతిరాజులు విద్యార్థులకు సందేశం ఇచ్చారు. శ్రీ నరసింహస్వామి జ్యోతి వెలిగించారు. శ్రీ రామమూర్తి వందన సమర్పణం కావించారు.

పరిగొండ

కర్నూలుజిల్లా ఎర్రకొండ తాలూకా గుండ్లకొండ గ్రామంలో శ్రీ పి. సూర్యప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల 116 ఎడ్లబండ్లతో శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ మురళీ దేశాయ్ చిత్రాలను అలంకరించి జయజయ ధ్వానాలతో రెండు కిలోమీటర్ల పొడవున ఊరేగింపు జరిపారు.

హైస్కూల్ వార్షికోత్సవం

నల్గొండ, మార్చి 28 — విద్యార్థులు, సక్రమంగా, విద్యనభ్యసించటంలో, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల బజాల్ వాడి. మిర్యాలగూడ వార్షికోత్సవంలో సూచించారు అయన ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజేతలై విద్యార్థి లకు, సమితి స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. ఉపేందర్ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. వెంకట నర్సిరెడ్డి, వార్షిక నివేదిక సమర్పించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కోదాడ కళాశాల వార్షికోత్సవం

కోదాడ, మార్చి 28 నల్గొండ జిల్లా కోదాడ కళాశాల వార్షికోత్సవం శ్రీకంచర్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన హైదరాబాదు న్యూ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుదర్శనం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అల్లూరి పురుషోత్తం కళాశాల అభివృద్ధి గూర్చి వివరించారు.

అతిథి పోటీలందు విజేతలకు హైదరాబాద్ హోం సైన్సు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి రయిసామినై బహుమతి ప్రదానం చేశారు. శ్రీ రామకవచం వెంకటేశ్వర్లు, శ్రీ వెంకటాద్రిబాబు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ వి. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ బి. సీతారామరావు హర్షం

నల్గొండ, మార్చి 28 — ప్రజాస్వామ్యంపై నమ్మకం చూపినందుకు, జనతా పార్టీ దేశంలో ఘనవిజయం సాధించడం వల్ల జనతాపార్టీ మిర్యాలగూడ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సీతారామరావు హర్షం వ్యక్తంచేశారు.

కాంగ్రెసుకు రాజీనామా

నల్గొండ, మార్చి 28 — పార్లమెంటు ఎన్నికలలో ప్రజల తీర్పు ప్రజాస్వామ్య పునరుద్ధరణకు నాంది అని భావించి, కాంగ్రెసు పార్టీకి రాజీనామా ఇచ్చి జనతా పార్టులో చేరుతున్నట్లు మిర్యాలగూడసమితి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. సర్వేశ్వరరావు తెలియజేశారు. మిర్యాలగూడ పార్లమెంటు నియోజకవర్గంలో, కాంగ్రెసు అభ్యర్థి విజయానికి శ్రీ సర్వేశ్వరరావు గట్టిగా కృషి చేశారు.

విశాఖపట్నంలో భారతీ గానసభ వార్షిక సంగీత ఉత్సవాలలో ప్రముఖ వైణిక విద్వాన్ శ్రీ చిట్టిబాబుకు "గాన కళాధర" అనే బిరుదు ఇచ్చి సత్కరించారు. చిత్రంలో శ్రీ చిట్టిబాబును కాశ్మీర శాలవతో సత్కరిస్తున్న రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ కె.వి. సుబ్బారావు. సభాధ్యక్షులు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ వున్నారు.

5 నెలలుగా వేతనాలు లేని విజయవాడ ఉపాధ్యాయులు

—కౌన్సిల్‌లో సావధాన తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28 — విజయవాడ సత్యనారాయణపురంలోని ఎస్. డి. ఎం., ఓరియంటల్ హైస్కూల్ ఉపాధ్యాయులకు, శ్రీశివానందం ఓరియంటల్ ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయులకు ఆయిదు నెలలుగా వేతనాలు లభించని విషయం గురించి శాసనమండలిలో శ్రీ కె. కోటేశ్వరరావు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు చేసిన ఒక ప్రకటనలో "సమ్మతి వివేదికను" పంపించవలసిందిగా కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి టెలిగ్రాం పంపించామని అన్నారు.

అయన తన సమాధానం కొనసాగిస్తూ ఆ వివేదిక అందిన తర్వాత ఆ పాఠశాలల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడం గురించి, ఆ పాఠశాలలకు చెల్లించవలసిన వాటికంటే అధికంగా వాటికి చెల్లించిన మొత్తాలను తిరిగి రాబట్టుకొనే విషయం గురించి ఆదేశాలు జారీచేయడం జరుగుతుందని చెప్పారు.

విజయవాడలోని ఎస్. డి ఎమ్. ఓరియంటల్ హైస్కూలు, ఎస్. ఎస్. ఓరియంటల్ ప్రయిమరీ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీ ఎ. కె. వరదరాజులు తీవ్రమైన అవకతవకలు చేసిన ఫలితంగా, ఫిభుత్వం గుర్తించిన ఏ పాఠశాలకు కరెస్పాండెంటుగా వ్యవహరించడానికి అయన తగదని నిర్ణయించడం జరిగిందని మంత్రి ప్రకటనలో వున్నది ఆ పాఠశాలల యాజమాన్యాన్ని దేవాదాయ ధర్మాదాయాల శాఖకు అప్పగించే వరకు వాటిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కృష్ణా జిల్లా విద్యా శాఖాధికారి నేరుగా వేతనాలు చెల్లించవలసి నిర్దేశిస్తూ విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. 1976 అక్టోబరు అయిదు వరకు ఆ ఉపాధ్యాయులకు వేతనాలు నేరుగా చెల్లించవలసినదిగా కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి 1976-77 లో ఉత్తర్వులు జారీఅయ్యాయి. తదనుగుణంగా ఆ ఉపాధ్యాయులకు ఆ అధికారి వేతనాలు చెల్లించారు.

ఆ పాఠశాలల యాజమాన్యాన్ని దేవాదాయ, ధర్మాదాయశాఖకు అప్పగించే ఏర్పాట్లను భారం చేయడానికి మరి కొంతకాలం పడుతుంది కనుక వాటిలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆర్థికంగా ఆసౌకర్యం కలుగకుండా నిరోధించే నిమిత్తం 1976 నవంబరునుంచి ఈ ఆర్థిక సంవత్సరం అయిదు వరకు వేతనాలు చెల్లించవలసినదిగా కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులకు ఉత్తర్వులు పంపించడం జరిగిందని మంత్రి వివరించారు.

అంతేకాక 1967-68, 68-69 సంవత్సరాలలో ఆ పాఠశాల యాజమాన్యానికి గ్రాంటుగా ఇవ్వవలసిన మొత్తం కంటే అధికంగా ఇచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం రాబట్టుకొనవలసి వున్నదని తెలిసింది. టీచింగ్ గ్రాంట్లుగా ఆ సంస్థలకు ఇచ్చిన అధిక మొత్తాన్ని తిరిగి రాబట్టుకొనే నిమిత్తం ఉపాధ్యాయులకు నేరుగా వేతనాలు చెల్లించే పద్ధతిని వెంటనే నిలిపివేయవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారిని పాఠశాలల విద్యాశాఖ డైరెక్టర్ అభ్యర్థించారు. 1977 జనవరి నుంచి ఆ పాఠశాలకు అడ్వాన్స్ టీచింగ్ గ్రాంటు నుంచి ఎంత మొత్తం రాబట్టుకొనవలసి వున్నది తేల్చిన తర్వాత వివేదిక పంపించవలసినదిగా మరొక పాఠశాలల విద్యాశాఖ డైరెక్టర్ కోరారని మంత్రి ప్రకటనలో వున్నది.

కృష్ణాజిల్లా పరిషత్తు అధీనంలోని పాఠశాలలలో 200 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నియామకంలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ కొన్ని లోపాలు చేసినట్టు తేలిపెట్టడం జరిగిందని. ఆ విషయం గురించి నిర్ణయం గైకొన్నవెంటనే తగు ఉత్తర్వులు జారీ చేస్తారని శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, పి. తుజంగరావుల మరొక సావధాన ప్రవేశపెట్టినతీర్మానానికి విద్యాశాఖ మంత్రి శ్రీ వెంకటకృష్ణారావు సమాధానం చెప్పారు.

విద్యా ప్రమాణాలు ప్రైవేటు సంస్థలలో నేమిన్న: నిజామాబాదులో తాత్కాలిక గవర్నర్ అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, మార్చి 28 —విద్యా సంస్థలతమ ఆర్థికఅవసరాల కోసం ప్రభుత్వ నిధులపై ఆధారపడరాదని. అని ప్రజల మంచి విరాళాల రూపంలో సమకూరే నిధులతో స్వతక్తితో నిలబడాలని రాష్ట్ర తాత్కాలిక గవర్నర్ శ్రీ బి సి దివాన్ ఇక్కడ జరిగిన ఆదర్శ హిందీ మహా విద్యాలయం. దాని అనుబంధ సంస్థల వార్షికోత్సవ సభలో మాట్లాడుతూ చెప్పారు.

విద్యాసంస్థలకు ఆర్థికసహాయం చేయడానికి మిల్లుల యజమానులు, వర్తకులు తమ దైనందిన ఆదాయంలో కొద్దిభాగం మొత్తాన్ని విరాళంగా ఇవ్వాలని ఆయన సూచించారు.

ప్రైవేటు కమిటీల యాజమాన్యంలోని విద్యా సంస్థలలోని విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యా సంస్థల ప్రమాణాల కన్నా మిన్నగా వుంటున్నాయన్న అభిప్రాయాన్ని తాత్కాలిక గవర్నర్ శ్రీ దివాన్ వ్యక్తం చేశారు.

మరిన్ని విద్యా సంస్థలను ప్రారంభించి వాటిని నిర్వహించే బాధ్యతను స్వీకరించాలని వితరణ శీలురైన సంపన్నులకు విజ్ఞప్తి చేశారు. దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా రూపొందవలసినదిగా అందుకు ఆయా రంగాలలో శిక్షణ పొందవలసిందిగా విద్యార్థులకు హితవుచెప్పారు.

తొలుత రాష్ట్ర తాత్కాలిక గవర్నర్ శ్రీ దివాన్‌కు పెద్ద విద్యా సాంఘిక ప్రజాసంస్థల ప్రతినిధులు పుష్పమాలాలంకృతులు చేశారు.

రాజస్థానీ శిక్షణసమితి అధ్యక్షులు శ్రీ యస్ లాల్ తివారి గవర్నర్‌కు స్వాగత సన్మానపత్రం సమర్పించారు. శ్రీ మురళీధరశర్మ (కార్యదర్శి) నివేదికను చదివారు. ఆదర్శ హిందీ మహావిద్యాలయం ప్రిన్సిపాల్ రామ్‌నారాయణ్ గట్టాని, హైస్కూలు హెడ్ మాష్టర్ శ్రీ సత్యనారాయణ శారదా సంస్థల నివేదికలనుసమర్పించారు.

కాలేజియట్ నెట్ డిప్యూటీ డైరక్టర్ శ్రీ కె. గంగారెడ్డి "జ్ఞానజ్యోతి" హుగళైనను ఆవిష్కరించారు. సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ ఈ సంస్థకు రావలసిన 26 వేల రూపాయల గ్రాంటు మురిగిపోయిందని పేర్కొంటూ, అది మంజూరు అయ్యేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు.

మంత్రి శ్రీ జి. రాజారామ్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

నెల్లూరు మోటారు కార్మికుల సొసైటికి నాలుగులారీలవిడుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, మార్చి 28— షెడ్యూల్డ్ బ్యాంకుల నుంచి ఋణసహాయం పొందిన వారు తాము తీసుకొన్న ఋణాలను తిరిగి చెల్లించనవసరంలేదన్న దృష్టిలో వున్నట్టు కనపడుతున్నదని వారా పద్ధతి అవలంబించడంపిదారకరం అని నెల్లూరు కలెక్టర్ శ్రీ సి. అర్జునరావు మొన్న ఇక్కడ మోటారు కార్మికుల ట్రాన్సుపోర్టు కోఆపరేటివ్ సొసైటి సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

బ్యాంకులనుంచి ఋణాలు తీసుకొన్న వారు వాటిని సకాలంలో తిరిగి సక్రమంగా చెల్లించాలని ఆయన బ్యాంకి ఋణాల ప్రహీతలకు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరుజిల్లాలోని షెడ్యూల్డ్ బ్యాంకులు 66 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థలను దత్తత చేసుకున్నట్టు తెలిపారు.

జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు మొన్న ఇక్కడ నెల్లూరు జిల్లా మోటారు కార్మికుల ట్రాన్సుపోర్టు కోఆపరేటివ్ సొసైటి సభ్యులకు 6.57 లక్షల రూపాయలు పిలువచేసే నాలుగు లారీలను పిడుదల చేశారు.

ఆరీదు బ్యాంకులలో ఒకటి అయిన ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి ఈ సొసైటికి లారీలు కొనడానికై 4.64 లక్షల రూపాయల మేరకు ఋణసహాయంచేసింది.

మిగతా మొత్తాన్ని ప్రభుత్వం సమకూర్చింది. సభకు నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి డిప్యూటి చైర్మన్ శ్రీ అనంతశక్తివత్సలరెడ్డి అధ్యక్షత వహించారు.

తొలుత జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్.కృష్ణమూర్తి పలికులను స్వాగతం చెప్పి నెలాఖరిల్లోగా సహకారశాఖ ద్వారా జరిగిన కృషినిపాల్చించిన ప్రగతిని గురించి వివరించారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి మేనేజరు శ్రీ పి. జయరావు మాట్లాడుతూ లీసుకున్న ఋణాలను తిరిగి వాయిదాల ప్రకారం సకాలంలో చెల్లించవలసినంది బ్యాంకి ఋణాలు తీసుకొన్నవారికి విజ్ఞప్తి చేశారు ఈఋణాలను సక్రమంగా చెల్లించడం జరిగితే మరి కొన్ని లారీలు కొనుక్కొనడానికి తమ బ్యాంకి ఋణసహాయం చేస్తుందని అయన హామీ ఇచ్చారు. సభలో నెల్లూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసరు శ్రీ ఎస్.ఎం. సుభాన్ మాట్లాడారు.

వర్ణాంతర వివాహం

జగ్గయ్యపేట, మార్చి 28—కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో చిరంజీవి కత్తుల విజయకుమార్ అనే హరిజన యువకుని కి. కుమారి పేమూరి నాగమణి అనే కమ్మ యువతికి వర్ణాంతర వివాహం ఇటీవల డాక్టరు గుర్రం సుబ్బారావు అధ్యక్షతన జరిగినది. సజ్జా యువకమండలి అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

వెంకటగిరిలో జనతా పార్టీ సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వెంకటగిరి, మార్చి 28— ఇటీవల నెల్లూరు జిల్లా వెంకటగిరి టౌన్‌లో జనతా పార్టీ తాలూకా సంఘం ఊరేగింపు జరిపి, గాంధీ మైదానంలో సభను ఏర్పాటు చేసినది.

కార్యక్రమాలకు మొన్న మొన్నటి వరకు కాంగ్రెసులో వుండి జనతా పార్టీలో ప్రవేశించిన వెంకటగిరి సమితి మాజీ ప్రెసిడెంటు శ్రీ పాలిశెట్టి వెంకటస్వామి రెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా జనతా పార్టి నాయకులు శ్రీయుతులు ఎస్. రాజగోపాల రెడ్డి, ఎస్. కృష్ణారెడ్డి, లీలామోహన్, బి. కోటేశ్వరరావు, కాలాకా నాయుడు గురవారెడ్డి, సి. దశరథరామయ్య, పెట్టూరు రాఘవరెడ్డి, బి. రామదాస్, బి. సుభారాయుడు, విద్యార్థి నాయకులు కె. బ్రహ్మానందం, మోహన్ రావు నాయుడు సభలో ప్రసంగించారు.

మోటారుసైకిల్ ప్రమాదం: ఒకనిమృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ, మార్చి 28 — నల్గొండ నుంచి మిర్యాలగూడకు మోటారుసైకిల్‌పై ప్రయాణంచేస్తున్న తెడ్ల కన్నయ్య (22), వేములపల్లి సమీపంలో ప్రమాదానికి గురై అ తర్వాత ఆసుపత్రిలో మొన్న మరణించారు అయన వైశ్యప్రముఖులు శ్రీ తెడ్ల లింగయ్య కుమారుడు.

నిషిపోది

వెండి, బంగారం ధరలు

బొంబాయి, మార్చి 28—	
బంగారం స్టాండర్డ్	678.00
వెండి	1,340.00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, మార్చి 28—	
వేరుసెనగ పప్పు రెడి	292.00
వేరుసెనగ సూనె రెడి	775.00
వేరుసెనగ పిండి రెడి	115.00
నువ్వుల సూనె క్వింటాలు	970.00
ఆముదం విడిగా క్వింటాలు	620.00
కొబ్బరిసూనె టిన్ను 16.06 కేజీలు	170.00

ధాన్యం—బియ్యం

విజయవాడ, మార్చి 28—	
అక్కుళ్ళు ధాన్యం క్వింటాల్	90.00
మసూరి "	104.00
మసూరి బియ్యం	168.00
అక్కుళ్ళు "	148.00

అపరాలు

విజయవాడ, మార్చి 28—	
కందులు క్వింటాల్	242.00
మినుములు	241.00
పెసలు	188.00
సెనగలు	165.00

వేరుసెనగకాయ

విజయనగరం	998.00

వేరుసెనగ సూనె

తెనాలి	935.00
విజయవాడ	940.00

కొబ్బరిరొయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	750.00	900.00
పాలకొల్లు	650.00	900.00

పసుపుకొమ్ములు

దుగ్గిరాల	403.00

బెల్లం

చిత్తూరు ఒకటవ రకం	162.00
రెండవ రకం	152.00
మూడవ రకం	131.00

మిర్చి

గుంటూరు జి.1 వ రకం కొత్తవి	800.00
బి. 2 వ రకం కొత్తవి	650.00

ధనియాలు

విజయవాడ	520.00
గుంటూరు	600.00

నంద్యాల మార్కెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, మార్చి 28—

(క్వింటాలు)	రు.
వరలక్ష్మి ప్రత్తి	585.00 నుంచి 618.00
ఎం. పి. యు 5	550.00 నుంచి 595.00
ముంగారి	300.00 నుంచి 400.00
వేరుసెనగ	295.00
వేరుసెనగ పప్పు	400.00
వేరుసెనగ సూనె	885.00
కొత్తచింతపండు	885.00 నుంచి 900.00
మిర్చి	690.00 నుంచి 800.00
సెనగలు	162.00
పెసలు	180.00
కందులు	230.00
మినుములు	220.00
మసూరి బియ్యం కొత్తవి	185.00 నుంచి 190.00
" పాతవి	200.00 నుంచి 210.00

ఉత్పాదక బహుమతి పథకంపట్ల బొగ్గుగని కార్మికుల హర్షం

సింగరేణి కాలరీస్ అధికార ప్రతినిధి ప్రకటన

కొత్తగూడెం, మార్చి 28— సింగరేణి కాలరీస్ యాజమాన్యం గనుల ఉత్పత్తులను పెంచడానికి ప్రవేశపెట్టిన ఉత్పాదక బహుమతి పథకాన్ని కమ్యూనిస్టు పార్టి నాయకత్వంలోని సింగరేణి కాలరీస్ కార్మిక సంఘం వ్యతిరేకిస్తూ ఈ పథకం కింద చెల్లించే బహుమతి మొత్తాలను స్వీకరించరాదని గని కార్మికులను ఆదేశించినప్పటికి సింగరేణి కాలరీస్, గనులు వివిధ శాఖలలోని ఉద్యోగులు కార్మికులు గత 10న ఈ బహుమతి మొత్తాలను స్వీకరించడానికి సంతోషంతో ముందుకు వచ్చారు.

కమ్యూనిస్టుల నాయకత్వంలోని గని కార్మికుల సంఘం తన ప్రతినిధులతో ఈ పథకం గురించి చర్చించడానికి సింగరేణి కాలరీస్ యాజమాన్యం ఇష్టపడలేదని చేసిన ఆరోపణలను కాలరీస్ యాజమాన్యం అధికార ప్రతినిధి ఖండిస్తూ ఈ ఆరోపణలు సత్యదూరమైనవని యూనియన్ ప్రతినిధులు 21వ తేదీన కూడా యాజమాన్యం ప్రతినిధులతో సుదీర్ఘ చర్చలు జరిపారని అన్నారు.

సింగరేణి కాలరీస్‌లో ప్రవేశపెట్టిన ఈ పథకం బోనస్ పథకం కాదు అని ఆయన స్పష్టం చేశారు.

ఈ పథకం గురించి కమ్యూనిస్టు నాయకత్వంలోని కార్మిక సంఘ అధ్యక్షుడు వెల్లడించిన అభిప్రాయాలను సింగరేణి కాలరీస్ యాజమాన్యం అధికార ప్రతినిధిని విశేషంగా విమర్శిస్తూ గని కార్మికులకు యాజమాన్యం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రయోజనాల గురించి ప్రస్తావించారు. రామగుండం, బెల్లంపల్లి ప్రాంతాలలోని బొగ్గుగని కార్మికులు ఉత్పాదక బహుమతి పథకం కింద బహుమతి మొత్తాలను తీసుకొనడానికి హర్షామోదాలను ప్రకటించినట్టు వార్తలు అందినట్టు ఆయన తెలిపారు.

భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 28 — శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు, తిరువూరు, జగ్గయ్యపేట నుంచి భద్రాచలానికి ఈ నెల 30వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. అన్ని డిపోలలో రిజర్వేషన్ సౌకర్యాలను ఏర్పాటుచేశారు.

గోవిందరావుపేటలో పబ్లిక్ కాల్ ఆఫీసు

వరంగల్లు, మార్చి 28— గోవిందరావుపేటలో ఇటీవల "లాంగ్ డిస్టెన్స్ పబ్లిక్ కాల్ ఆఫీసు"ను నిజిందరాబాద్ డివిజనల్ టెలిగ్రాఫ్స్ ఇంజనీర్ శ్రీ బి ఎ. గద్వాలే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో వరంగల్లు ఎస్ డి ఓ టి శ్రీ ఎ. కృష్ణారావు శాసన సభ్యుడు శ్రీ వంతోష్ చక్రవర్తి ప్రభృతులు ప్రసంగించారు.

వరంగల్ జిల్లాలో పరిశ్రమలకు సహాయం

ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28— పరిశ్రమలకు కావలసిన లైసెన్సులు, సబ్సిడీ, పెట్టుబడి వంటి సౌకర్యాల కల్పనలో అనవసర జాప్యాన్ని నివారించేందుకు వరంగల్ జిల్లాలో ఒక ప్రత్యేక "అనుమతి కేంద్రాన్ని" ఏర్పాటు చేయవలసినదిగా యువ పారిశ్రామికులకు జాతీయ సమాఖ్య వరంగల్‌శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్.అప్పయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1976 అక్టోబరు, స్వయం ఉపాధికల్పన పథకం, గ్రామీణ పరిశ్రమల తదితర పథకాల ప్రకారం వరంగల్ జిల్లాలో 1740 పరిశ్రమలు నమోదయినాయని, సబ్సిడీ పెట్టుబడి, బ్యాంకి హామీవంటి సమస్యలు అవి పరిశ్రమలు ఎదుర్కొంటున్నాయని. వాటి పరిష్కారానికి ప్రత్యేక ఆర్థిక సంస్థ ఏర్పాటువంటి చర్యలు అవసరమని ఆయన తెలిపారు.

కళాశాల వార్షికోత్సవం

నరసరావుపేట, మార్చి 28— స్థానిక శ్రీమతి కాసు రామమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాల పంచమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక శాసనసభ్యులు శ్రీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ సూర్యనారాయణ '



గమనిక : మా వద్ద కొన్న ప్రతి ఒక పట్టుచీరెకు ఒక అందమైన సూట్ కేసు ఉచితముగా ఇవ్వబడును. మరియు 2 పెరీన్ ప్యాంట్లు, 2 పెరీన్ షర్టులు కొన్నవారికి కూడా సూట్ కేసు ఇవ్వబడును.

GOPAL
TOOTH POWDER

రాష్ట్రాలలో కాంగ్రెస్ నాయకత్వంపై తిరుగుబాటు : బాబూ అసమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 28—కొన్ని రాష్ట్రాలలో పార్టీ నాయకత్వం మారాలనికోరుతూ సాగిస్తున్న సంతకాల సేకరణ ఉద్యమం ఎల్లకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న తన అసమ్మతిని తెలియజేశారు.

ఇటువంటి ఎనుకు పార్టీ ఐక్యతను దెబ్బతీస్తాయని ఆయన పేర్కొన్నారు.

వివిధ రాష్ట్రాలలోని ఎన్నికల అనంతర పరిస్థితిని సమీక్షించడానికి కాంగ్రెసు పార్టీ కార్యవర్గం ఏప్రిల్ 12 వ తేదీ నుంచి మూడు రోజులపాటు సమావేశ మౌతుందని శ్రీ బారువా నిన్న విడుదల చేసిన ఒక ఎత్రికా ప్రకటనలో వెల్లడించారు.

ఎన్నికలలో కాంగ్రెసు పరాజయంపట్ల కాంగ్రెసువాదులు వెలిబుచ్చుతున్న గట్టి ఆందోళనను తాను హర్షిస్తున్నానని, అయితే ఈ ఓటమికి గల కారణాలను అవగాహన మొనర్చుకొని ప్రశాంతంగాను నిర్మాణాత్మక దృష్టితోను భారత జాతీయ కాంగ్రెసువంటి మహాసంస్థకుతగిన రీతిలోను విశ్లేషించి చూడవలసి ఉన్నదని శ్రీ బారువా తన ప్రకటనలో సూచించారు.

పార్టీ నాయకత్వం మార్చుటకు అనుకూలంగానో, ప్రతికూలంగానో కొన్ని రాష్ట్రాలలో సంతకాల ఉద్యమం ప్రారంభించినట్టు తన దృష్టికి వచ్చిందని, గతంలో కూడా ఇటువంటి ఉద్యమాలన్నింటికి కాంగ్రెస్ పార్టీ అసమ్మతి తెలియ జేసి ఉన్నదని ఈ దశలో ఇటువంటి పనులు నైతిక పతనానికి తారితీసి పార్టీ ఐక్యతను దెబ్బ తీస్తాయని శ్రీ బారువా పేర్కొన్నారు.

నిగ్రహాన్ని ఓర్పును కలిగి ఉండి, సంతకాల ద్వారాగాని, తీర్మానాల ద్వారాగాని ఇటువంటి చర్యలకు పాల్పడివద్దని కాంగ్రెస్ వాదులకు, కాంగ్రెస్ లెజిస్లేటర్లకు శ్రీబారువా ఈ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం రేడియో, సమాచార శాఖ మంత్రి ఎదవిని స్వీకరించినందుకు శ్రీ ఎల్.కె. అద్వానీకి తమిళనాడు చిన్న తరహా వార్తాపత్రికల సంఘం అభినందనలు తెలియజేసినట్టు మద్రాసు వార్త.

కృతాజ్ఞతాంజలి

ది. 9-3-77 న మా చిరంజీవి పద్మాంజలి, డా॥ శివరామ ప్రసాద్ యం.బి.బి.యస్., ల వివాహసందర్భమున విచ్చేసిన బంధు, మిత్ర, శ్రేయోభిలాషులు, మా కళాశాల అధ్యాపక, విద్యార్థీ, విద్యార్థినులు రాలేక ఆశీస్సులు పంపి మమ్మెంతో ఆనందపరచిన మీ అందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు. నమస్తే :

డా॥ కె. శేషగిరిరావు, యం.బి.బి.యస్.,
(సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్,
కె. యస్. జె. కాలేజీ, పొన్నూరు.)
విజయకుమారి.

ఆకాశవాణి

బుధవారం, మార్చి 30

విజయవాడ

ఉ॥ 6.55 జిల్లా సమాచార లేఖ. 7.15 జానపద గేయాలు. 7.45 చిత్రతరంగిణి. 8.30 కొడాలి వెంకటేశ్వరరావు: గానం. మ॥ 11.45 చిత్రతరంగిణి. 1.05 చిత్రతరంగిణి. 1.30 మహిళా సమాజం శ్రీలత కార్యక్రమం. 2.10 చిత్రతరంగిణి. సా॥ 5.15 యువవాణి. 5.40 ద్వారం వెంకట స్వామి నాయుడు: వయోలిన్. 8.00 సాహితీ స్రవంతి: బి. సత్యనారాయణ కవిత. 8.15 పదండి ముందుకు. 8.30 వాద్య బృందం. 9.45 రసతరంగిణి-లలిత సంగీత ఎత్రికా కార్యక్రమం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6.00 ఉత్తరాంధ్ర జిల్లా సమాచారలేఖ. 7.10 జానపదగేయాలు. 7.30 చిత్రసీమ. 8.30 ఎ మృదంగాలు: గానం. మ॥ 12.05 ప్రాథమిక పాఠశాలలకు. 1.00 చిత్రసీమ. సా॥ 5.15 సంగీత సుర-టాన్ హిట్స్. 8.00 మీరు కోరిన పాటలు. 8.30 ప్రసంగం. 8.45 లలిత సంగీతం ఎం. వెంకట గోపాలమ్. 9.30 వాద్యగోష్ఠి. 9.45 రసతరంగం-లలిత సంగీత ఎత్రికా కార్యక్రమం.

హైదరాబాద్—బి

మ॥ 1.45 వాద్య సంగీత్. 2.00 శాస్త్రీయ సంగీత్.

యువవాణి ఉ॥ 7.55 విజ్ఞానజ్యోతి. సా॥ 6.15 కర్ణాటక సంగీతం. 7.05 ఇంద్ర ధనుస్సు కల్పవల్లి.

విశాఖపట్టణం

ఉ॥ 7.30 బంగారుదాలు. 7.45 మధుమంజరి. మ॥ 12.05 మధుమంజరి. 1.05 వి. సుబ్బారావు: వేణువు. సా॥ 8.30 మనోరంజని. 9.30 ద్వారం నరసింగరావు: వయోలిన్. 9.45 రసతరంగిణి-లలితసంగీత పత్రికా కార్యక్రమం.

కడప

ఉ॥ 7.30 కర్ణాటక సంగీతం: నాద జయలక్ష్మి గానం. 8.30 చిత్రమంజరి. మ॥ 1.00 చిత్రలహరి. సా॥ 5.15 చిత్రహారి.

♦♦♦ ప్రత్యేక ఆహ్వానము ♦♦♦

విజయవాడ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో
నేడే లలిత సంగీతం పోటీలు

ది. 29-3-77 మం॥ [illegible] రాత్రి 7 [illegible] ఈ పోటీలు ప్రారంభమగును యువకళాకారుల్ని ప్రోత్సహించే ఈ పోటీలకు అందరూ రావలసిందిగా కోరుతున్నాము. ది. 4-4-77 న జరిగే తీగవాద్యాల కళాకారుల చరభాస్తులు 9-4-77 వరకు తీసుకొనబడును

సాంస్కృతిక కార్యదర్శి.

ముఖ్య ప్రకటన : 7-30 గం॥కు ప్రోగ్రాము "బాగ్ డో" కలదు.

శ్రీరామనామం భక్తిముక్తిదాయకం!
నేడే శ్రీసీతారాములవారి కల్యాణమహోత్సవం!

నిర్మాత: పింజల సుబ్బారావు దర్శకత్వం: కమలాకర కామేశ్వరరావు
సంగీతం: K.V. మహాదేవన్

చిన్న మరియు పెద్ద పట్టణాల నుండి ఆంధ్రప్రదేశ్ అంతటా

ఏజెంట్లు కావలెను

ఉచిత దరఖాస్తు ఫారాలు-కమిషన్ చార్టు-సాహిత్యము వగైరాలకు సంప్రదించండి/వ్రాయండి.

గుజరాత్ సేవింగ్స్
5-1-751, బ్యాంక్‌స్ట్రీట్ కోఠి, తాజ్‌హోటల్ ఎదురుగా
హైదరాబాద్—1
టెలిఫోన్ : 53706
* గాంధీనగర్, బీపెంట్‌రోడ్ కోటవారి బిల్డింగ్, విజయవాడ-3.
* 46-22-5, స్టేషన్‌రోడ్ విశాఖపట్టణం-530004
* డా॥ సుబేదార్ క్లినిక్ పైన గాంధీచౌక్, నిజామాబాద్
లేదా మీ సమీప బ్రాంచినందు లేదా
హెచ్. ఓ. బొంబాయి-400 002
భారతదేశ మంతటా బ్రాంచీలు

రూ.54,680*

మీ మినీ బస్సు ఛాసిస్‌కు ఎక్కువ యివ్వవద్దు

* 23 ప్రయాణీకులు హాయిగా కూర్చునుటకుస్థలము.
* విశాలమైన అంతర్భాగం, కాళ్ళు పెట్టుకునేందుకు తగిన స్థలము
* తక్కువ ఖర్చులో చౌకగా నడుప వచ్చును.

హిందూస్థాన్ T-సిరీస్

ధరకు, పనితీరుకు మధ్య అసాధారణమైన సమతూకం

* ఎక్సు ఫ్యాక్టరీ చిల్లరధర ఎక్సైజు పన్నులతో సహా.
* జరు 7.50×20 పద్దెనిమిది టైర్లతో అమర్చబడిన టి-120 పూర్తి ఫార్వర్డ్ కంట్రోల్ ఛాసిస్.
* అమ్మకపు పన్ను, కాపీధర అదనము.

ఎక్స్-షెడ్ హౌస్ చిల్లరధర
బొంబాయి రూ. 56,250 మద్రాస్ రూ. 56,135 ఢిల్లీ రూ. 55,890
ధరలు నోటీసు లేకుండా మార్చవచ్చును.

HM
హిందూస్థాన్ మోటార్స్ లిమిటెడ్, కలకత్తా

CC:HM-11/76 TEL

డీలర్లు :
* తమిళనాడు & పాండిచ్చేరి : స్పేర్స్ మోటార్సు (సౌత్ ఇండియా) లిమిటెడ్, పి.ఓ. బాక్స్ నెం. 3854, 497, ట్రిచి రోడ్, కోయంబత్తూరు-641 018. * కాళి & సేలు, రామన్ & రామన్ టర్డింగ్స్, పిదారికురం రోడ్, కుంభకోణం-612 001. * జనరల్ మార్కెటింగ్ & మాన్యుఫాక్చరింగ్ కం. లిమిటెడ్, ఆటోమోటివ్ డివిజన్, 6, జి.ఎస్.టి. రోడ్, సెయింట్ థామస్ మౌంట్, మద్రాసు-600 016. * వివిరాజ్ మోటార్స్ [ప్రై] లిమిటెడ్, పి.బి. నెం. 780 128, మౌంట్ రోడ్, మద్రాసు-600 006. * ది రిలయన్స్ మోటారు కం. లిమిటెడ్, పి.బి. నెం. 3756, 151, మౌంట్ రోడ్, మద్రాసు-600 002. * సౌత్ ఇండియా ఆటోమోటివ్ కార్పొరేషన్ ప్రై. లిమిటెడ్, 25, వెల్స్ రోడ్, మద్రాసు-600 014. * ఎఆర్.ఎ.ఎస్. & పి.వి.పి.వి. 38, టి.పి.కె. రోడ్, పోస్టు బాక్స్ నెం. 63, మదురై-625 001. * ఎస్.పి. జయరాజ్ నాడార్ ఏజెన్సీస్, 14, వర్కుషాప్ రోడ్, మదురై-625 001. * ఎఆర్.ఎ. షణ్ముగ నాడార్ & పి.వి.పి. బాలసుబ్రహ్మణ్య నాడార్ & కం., పళయంకొట్టయి, తిరునల్వేలి-627 002. * ఎస్. జి. జయరాజ్ నాడార్ & సన్, 76ఎ, త్రివేంద్రం రోడ్, పళయంకొట్టయి, తిరునల్వేలి-627 002. ఎఆర్. ఎ. షణ్ముగనాడార్ & పి.వి.పి. బాలసుబ్రహ్మణ్యనాడార్, 115, ఒపలూర్ రోడ్, సేలం-7. * అనమల్లయిస్ ఏజెన్సీస్, 44 ఎ. టర్నర్ రోడ్, తిరుచిరాపల్లి-620 001. * ది పాపులర్ ఆటోమొబైల్సు లిమిటెడ్, 4, పెక్రోనార్డ్స్ రోడ్, పి.బి.నెం. 81 తిరుచిరాపల్లి-620 001. * మెస్సర్స్ యం. ఓ. హాన్సన్ కె. మారికర్, 81, తిరునల్వేలి రోడ్, కరికల్. * ఆంధ్రప్రదేశ్ : ఆటోఫిన్ లిమిటెడ్, 8579, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. * ఆటో ప్రదీప్, షాపూర్‌వాడి, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాద్-500 004. * ఆటోఫిన్ లిమిటెడ్, 40-1-126, బందరు రోడ్, పి.బి. నెం. 719, లబ్బీపేట, విజయవాడ-520 010. * శ్రీ కృష్ణా మోటారు & ఇంజనీరింగ్ వర్క్సు, పి.బి. నెం. 25, మెయిన్ రోడ్, విజయనగరం-2. * కర్ణాటక : ఇండియా గారేజ్, పోస్టు బాక్స్ నెం. 5019, 69, సెయింట్ మార్క్స్ రోడ్, బెంగుళూరు-560 001. ఎస్. ఎమ్. మిరజన్‌కర్ & సన్స్, పద్మానగర్, హుబ్లి-580 021. * ది యునైటెడ్ ట్రేడింగ్ కార్పొరేషన్ & వర్కు షాపు (ప్రై). లిమిటెడ్, అత్తవార్, నందిగుడ్డె రోడ్, మంగళూరు. * కేరళ : మారికర్ (మోటార్సు) లిమిటెడ్, పోస్టుబాక్స్ నెం. 9 యం. జి. రోడ్, త్రివేంద్రం-1.

విజయ సురేష్ కంబైన్స్

7 సావాసగాళ్లు

ఫ్యూజికలర్

నిర్మాత డి.రామానాయుడు దర్శకత్వం బోయిన సుబ్బారావు

ఆంధ్ర-నిడెడ్ నవయుగ
సౌజన్యం విజయ సురేష్ పిక్చర్స్

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao